

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 8, మే, 2023 16 పేజీలు




## నేటి ప్రజావాణి రద్దు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఈనెల 8న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టం, ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాల నిర్వహణ నిమిత్తం జిల్లా అధికారులను

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

16లో..

2 లో..



## నిలిచిపోయిన గ్రామ పాలనా వ్యవస్థ

- కొనసాగుతున్న జూనియర్ కార్యదర్శుల సమ్మె
- ఇంచార్జ్ అధికారులతో విధులు
- ఉపాధి పనుల్లేక కూలీల ఎదురుచూపులు
- గ్రామాల్లో జాడలేని ఫీల్డ్ అసిస్టెంట్లు
- ఆడిట్ పేరుతో అధికారుల హడావిడి

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కూలీ దొరకని సమయంలో పని కావాలని అడిగిన వెంటనే మహాత్మగాంధీ ఉపాధి హామి పథకం ద్వారా ప్రభుత్వం కూలీలకు పనికల్పించాలి. అయితే ఈ సంవత్సరం గ్రామాలల్లో ఉపాధి పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడం ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నప్పటికీ పనులు కల్పించడంలో నిర్లక్ష్యం చూపడం వలన కొన్ని గ్రామాలల్లో పనుల్లేక ఉపాధి కోసం కూలీలు ఎదురు చూస్తున్నారు.

## టీబీజీకేఎస్‌కు నాయకత్వ లోపం?



2 లో..

- వైస్ ప్రెసిడెంట్ ఒక్కరికే ఇవ్వాలని డిమాండ్
- ఇటీవల వెంకట్రావ్‌కు విన్నపం
- తగిన నాయకుని కోసం కసరత్తు

భూపాలపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకు జయశంకర్ భూపాలపల్లి ప్రాంతంలోని సింగరేణి గనులలో నాయకత్వం లోపం తలనొప్పిగా మారింది. దీంతో సొంత యూనియన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తల నుండి నిరసన గళం వినిపిస్తుండగా రానున్న సింగరేణి, సార్వత్రిక ఎన్నికల్లో ఈ ప్రభావం గట్టిగా పడనున్నది.

ప్రతీ ఒక్కరికి గోల్డెన్ అవర్‌పై అవగాహన అవసరం 16లో..
















# నిలిచిపోయిన గ్రామ పాలనవ్యవస్థ




(మొదటి పేజీ తరువాయి..)

ఇది ఇలా ఉండగా గత కొద్ది రోజుల నుండి గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు ప్రభుత్వం ఇచ్చిన హామిని అమలు చేయాలంటూ సమ్మెకు దిగారు. అయితే గతంలో చేసిన ఉపాధి హామి పనులలో అవకతవకలపై గత కొద్ది రోజుల నుండి అధికారులు ఆడిట్ పేరుతో హడావిడి చేస్తూ జూనియర్ కార్యదర్శులతోపాటు ఫీల్డ్అసిస్టెంట్‌లను భయాందోళనలకు గురిచేస్తున్నారు. సమ్మెచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల స్థానంలో అధికారులు ఇటీవల ఇంచార్జ్ కార్యదర్శులను నియమించి గ్రామస్థాయిలో ఉన్న పాలన వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రయ్నతాలు చేపడుతున్నారు. ఎండాకాలం సమయంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో కూలీ పనులు దొరుకకపోవడం ఉపాధిహామి పథకం పనులమీదనే పూర్తిగా ఆదరపడి పనులు చేస్తుంటారు. అయితే ఉపాధిహామి పనులు ఇంకా కొన్ని గ్రామాలల్లో చేపట్టకపోవడం ఎలాంటి పనుల్లేక ప్రజలు ఇండ్ల వద్ద కాలయాపన చేస్తూ చేతి నిండ పనిలేక ఇబ్బందులు పడుతూ కుటుంబాన్ని పోషించలేక పోతున్నామని వాపోతు న్నామన్నారు. ఒక పక్క గ్రామాపంచాయతీ జూనియర్ కార్యదర్శులు సమ్మె చేస్తుండగా మరోపక్క ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉపాధిపనులు కల్పించకపోవడం వీటిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి ఇప్పటికైనా గ్రామాలల్లో ప్రజలకు ఉపాధిహామి పథకం ద్వారా పనులు కల్పించాలని వారు కోరుతున్నారు.





## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**అదరు ఆత్మీయులే అండగా ఉంటా**

**తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం 13వ డివిజన్ టీచర్స్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు. అనంతరం వరంగల్ పెరుకవాడకు చెందిన పుప్పాల రాజేందర్ అనారోగ్యంతో మ్యాక్స్‌కేర్ ఏకశీల హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్న రాజేందర్‌ను పరామర్శించి వైద్యులను వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉన్నానంటూ ధైర్యాన్ని అందించిన ఎమ్మెల్యే నరేందర్. అలాగే 28వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మర్రి రవీందర్, అత్తయ్య తోట శాంతమ్మ ఇటీవల మరణించగా ఆదివారం జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై శాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముఖ్య నాయకులు, డివిజన్ల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం 26వ డివిజన్‌కు చెందిన రాష్ట్ర మున్నూరు కాపు యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరివి పరమేష్ పటేల్ మాతృమూర్తి కొరివి విజయ ఆదివారం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొని తన అభిమాని పరమేష్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం వచ్చిన అథిథులకు ఎమ్మెల్సీ సారన్న స్వయంగా భోజనం వడ్డిస్తూ అందరిని అప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, రాష్ట్ర మున్నూరు కాపు, ప్రతినిధులు, వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కత్తెరశాల లక్ష్మికాంత్, ప్రజాప్రతినిదులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు రాజకీయాల్లో రాణించాలి

**ఖిలావరంగల్, మే7, ప్రభాతవార్త**

పద్మశాలీలు రాజకీయాల్లో రాణించాలని సంఘం అధ్యక్షుడు బుదారపు భాస్కర్ అన్నారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పద్మశాలిలు రాజకీయ రంగంలో ఉన్నతస్థాయిలో ఎదగాలని, పరస్పరం సహకరించుకోవాలన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం ఇటీవల పోపా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన శామంతుల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వోడ్నాల నరేందర్, సేవారత్న అవార్డు గ్రహీత డాక్టర్ రమేష్, కవికోకిల అవార్డు గ్రహిత గుండు కోటేశ్వర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యులు సింగం వెంకట్రాంనర్సయ్య, చింతల సోమయ్య, ఆడేపు శ్యామ్, రాజకుమార్, మనోహర్, సురేందర్, రాజమల్లు, రఘు, సతీష్, ప్రతాప్, శ్రీను, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# టీబీజీకేఎస్‌కు నాయకత్వ లోపం..?

(మొదటి పేజీ తరువాయి..)

అధికారంలో ఉండి స్థానికంగా ఎంఎల్ఎ, ప్రజాప్రతినిధులు ఉన్నా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకు దీటుగా వ్యవహరించే, యూనియన్‌ను నడిపించే సత్తా కలిగిన నాయకుడు లేకపోవటం కొంత మేర కలవరపెడుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికి రెండు సార్లు సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘంగా అవతరించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకు ఇప్పటి వరకు భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్‌గా కొక్కుల తిరుపతి కొనసాగగా గత కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. అప్పటి నుండి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కోసం పలువురు నాయకులు తమ శైలిలో ప్రయత్నాలను ముమ్మరంగా చేపట్టినప్పటికి టీబీజీకేఎస్, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ఏ ఒక్కరికి పదవిని ఇవ్వటం వలన యూనియన్‌లో విబేదాలు తలెత్తి చీలికలకు దారి తీస్తుందని భావించి 15 మందితో స్టీరింగ్ కమిటీని వేయటం జరిగింది. ఫిట్ కార్యదర్శి తొలగింపుతో బయటపడ్డ విభేదాలు : బ్రాంచి వైస్ ప్రసిడెంట్ పదవిని ఒక్కరికి కాకుండా 15 మందితో కమిటీని వేయటం వలన భూపాలపల్లి ఏరియాలో ఆదిపత్య పోరు మొదలైంది. ఏరియాలోని కేటికే 1వ గని ఫిట్ సెక్రటరి కొచ్చెర్ల రవికుమార్‌ను ఇటివల స్టీరింగ్ కమిటి మెంబర్‌లు తొలగించి ఆయనకు బ్రాంచీ కమిటీలో అవకాశం కల్పించారు. ఈ విషయం భూపాలపల్లి ఎంఎల్ఎ, యూనియన్ అధిష్టానంకు తెలియపరచి నూతన ఫిట్ కార్యదర్శిగా అన్నాడి మల్లారెడ్డిని నియమించినట్లు స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రకటించారు. కాగా భూపాలపల్లి ఏరియాలో అత్యధికంగా ఎస్సీలు కార్మికులుండగా కేటికే 1వ గని ఫిట్ సెక్రటరి దళితుడు అయినందున కావాలని తొలగించి అగ్ర కులానికి చెందిన వారికి అట్టి పదవిని కట్టాబెట్టారని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆరోపణలు చేసింది. కేటికే 1వ గనికి చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఫిట్ సెక్రటరి బరిలో ఉన్నవారిని పిలవగా ఐదుగురు రావటంతో వారిలో ఒక్కరిని నియమించుకోవాలని స్టీరింగ్ కమిటీ ఆదేశించగా మెజార్టీ నాయకులు మల్లారెడ్డి పేరును సూచించడంతో 13 మంది స్టీరింగ్ కమిటీ నాయకులు ఫిట్ సెక్రటరిని నియమించారు. తన నియామకంను యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ మాత్రమే తొలగించే అవకాశం ఉందని, స్టీరింగ్ కమిటీకి లేదని రవికుమార్ అంటున్నారు. దీంతో ఫిట్ కార్యదర్శి విషయంలో స్టీరింగ్ కమిటిలో మరో ఇద్దరు రవికుమార్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంలో నెలకొన్న విభేదాలు మరో మారు బయట పడగా ఎట్టకేలకు పంచాయతి వెంకట్రావ్ వద్దకు చేరుకుంది. వైస్ ప్రసిడెంట్‌ను నియమించాలని ఒత్తిడి : భూపాలపల్లి ఏరియాలో 5 వేలకు పైగా కార్మికులుండగా సింగరేణి గుర్తింపు సంఘం హోదాలో కార్మిక పక్షాన పనిచేసేందుకు అనువైన ఒక్క నాయకుడు కాకుండా 15 మందితో స్టీరింగ్ కమిటిని వేయటం వలన పెద్దగా ఒరిగింది ఏమి లేదని పలువురు కార్మికులు, యూనియన్‌కు సంబందించిన సానుభూతి పరులు అంటున్నారు. అంతే కాకుండా 15 మంది కమిటి సభ్యులు ఉండటం వలన యూనియన్ బలోపేతం అయ్యే అవకాశం లేదని, వారి మద్య సమన్వయం లేకుండా పోతుందని అంటున్నారు. ఇదిలా ఉండగా ఇటివల యూనియన్ అద్యక్షుడు వెంకట్రావును స్టీరింగ్ కమిటీకి చెందిన 13 మంది కలసి యూనియన్‌లో నెలకొన్న పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. 15 స్టీరింగ్ కమిటి సభ్యులను తొలగించి ఒక్కరిని సమర్ధులైన వారిని వైస్ ప్రసిడెంట్‌గా నియమించాలని కోరారు. దీంతో వెంకట్రావు పనిచేసేందుకు ఆసక్తి కలిగిన వారిని తమ పేర్లు చెప్పాలని సూచించగా రత్నం సమ్మిరెడ్డి, బడితెల సమ్మయ్య, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు వైస్ ప్రసిడెంట్ కావాలని కోరటం జరిగింది. టీబీజీకేఎస్‌లో నెలకొన్న నాయకత్వ సమస్య ఇతర సంఘాలకు లాభం చేకూర్చుతున్నది. ఇప్పటికే యూనియన్‌కు చెందిన పలువురు ఇతర సంఘాలలో చేరేందుకు సిద్ధం అవుతున్నారు. నాయకత్వం సక్రమంగా లేకపోవటం స్టీరింగ్ కమిటీ సభ్యులు తలో దారిలో పయనించటం గిట్టని పలువురు ఇతర యూనియన్‌లోకి వలస పోవాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. త్వరలో యూనియన్ నాయకత్వం, భూపాలపల్లి ఎంఎల్ఎ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ విషయంలో తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

## యువగర్జన సభను విజయవంతం చేయాలి

**ఖిలావరంగల్, మే7, ప్రభాతవార్త**

నేడు హైద్రాబాద్‌లో జరిగే నిరుద్యోగ యువగర్జన సభను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 30లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులతో ఆటలాడుతుందని విమర్శించారు. ఒక్క కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. ఈ యువగర్జనకు కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకగాంధీ వస్తున్నారని పెద్ద ఎత్తున యువకులు, నిరుద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చ సంపత్, ఎసి రెడ్డి ప్రభాకర్, రఘు, అంకతి జ్యోతిబస్, ఐలయ్య, నరేష్, రాజేష్, కిరణ్, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నెక్కొండ, మే 7, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలోని వాసవి కళ్యాణ మండపంలో నెక్కొండ, జడ్పిటిసి ఉన్నత పాఠశాల 2004-2005 బ్యాచ్ పూర్వ ఇద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 18 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరు కలిసి తమ పూర్వ అనుభవాలను గుర్తు చేసుకుంటూ సంతోషాలను వ్యక్తం చేశారు. అప్పటి విద్యాబుద్దులు నేర్పిన గురువులను పిలుచుకొని వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖరయ్య, వేణు, రామ్మూర్తి, సత్యనారాయణ, నసీరుద్దిన్, ఉదయ్‌కుమార్, ముత్యాలు, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉరివేసుకొని వ్యక్తి మృతి

నర్సంపేట, మే 7, ప్రభాతవార్త



ఉరివేసుకొని ఒకరు మృతిచెందిన సంఘటన మండలంలోని కమ్మపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన అనిల్ తన అక్క గ్రామమైన కమ్మపల్లి గ్రామానికి వచ్చి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మానసిక ఆవేదనతోనే ఉరివేసుకొని అనిల్ మృతిచెందినట్లు మృతుని తరుపు బందువులు ఆరోపిస్తున్నారు.

## చిన్నారికి జడ్పిఫ్లోర్‌లీడర్ ఆశీర్వాదం



చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో చిన్నారిని వరంగల్ జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఆదివారం ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కలకొండ సంధ్య, లక్ష్మణ మూర్తి దంపతుల కూతురు మహేశ్వరి సారి ఫంక్షన్ వేడుకలు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిఫ్లోర్‌లీడర్ చిన్నారికి చిరు కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, రైతుబందు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ ఎంపిపి జక్క అశోక్, ఎరుకల రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్‌రావుకు మాతృవియోగం



ఖానాపురం, మే 7, ప్రభాతవార్త

నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు తల్లి ఆగమ్మ(72) ఆదివారం అనారోగ్యం కారణం వల్ల మృతి చెందగా వారి ప్రార్థీవ దేహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనుతో పాటు పలువురు ప్రార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

## విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి



చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త

విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని బోజర్వు గ్రామంలో ఆదివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కాసాని మల్లయ్యకు చెందిన దుక్కిటెద్దు రోజు మాదిరిగానే పశుగ్రాసం కోసం వెళ్లిందన్నారు. గ్రామ శివారులో స్మశాన వాటిక సమీపంలో నేలకొరిగిన విద్యుత్ స్థంబాల తీగలు ప్రమాధవశాత్తు తగిలాయన్నారు. దీంతో దిక్కుటెద్దు అక్కడికక్కడే మృతిచెందిందన్నారు. ఇటీవల వీచిన ఈదురు గాలులు భారీ వర్షాలతో స్థంబాలు కూలాయన్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూపాయలు 50వేల విలువ గల దుక్కిటెద్దు మృతిచెందిదన్నారు. దీంతో బాదిత కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించింది. బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఖానాపురం, మే 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2007-2008 వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో ఉన్న పాఠశాలలో సమ్మేళనం అయ్యారు. ఈ సందర్భంగా వారు చిన్ననాటి గుర్తులను గుర్తు చేసుకొని యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తూడి ప్రభావతి, రజిని, సుమతి, స్వప్న, రేష్మ, సుజాత, మంజుల, మమత, ఏకాంబం, రమేష్, నరేష్, వెంకటేష్, మురళి, పి. మురళి, బి.కిరణ్, కవిరాజు పాల్గొన్నారు.

## వంటావార్పుతో నిరసన తెలిపిన పంచాయతి కార్యదర్శులు

నర్సంపేట, మే 7, ప్రభాతవార్త



పట్టణంలో 10వ రోజు నిరవదిక సమ్మెలో భాగంగా నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా సమ్మెలో జెపీఎస్, ఓపీఎస్ లు మండల పరిషత్ కార్యాలయంలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మధు, రాజ్‌కుమార్, రాంబాబు, విష్ణు, శంశోద్దిన్, శివ, అజయ్, అల్లావుద్దిన్, రాజు, వికాస్, శ్రావణ్, ఆనంద్, రమ్య, వాణి, మాలతి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### విద్యుత్‌షాక్‌తో మహిళ రైతు మృతి

జఫర్‌గడ్, మే7 ప్రభాతవార్త :



జఫర్‌గడ్ మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికిచెందిన తాటికాయల లక్ష్మీనర్సమ్మ తన వ్యవసాయ పొలంలో కరెంట్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు హిమ్మత్‌నగర్ గ్రామానికిచెందిన లక్ష్మీనరసింహ తన వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్లి చీకటిపడినా తిరిగి రాకపోవడంతో శనివారం రాత్రి వెళ్లిచూసే సరికి విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్ఐ బి.మాధవ్ తెలిపారు. మృతురాలు భర్త ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిఫ్లోర్‌లీడర్



నల్లబెల్లి, మే 7, ప్రభాతవార్త

మండలంలోని దస్తగిరిపల్లె గ్రామానికి చెందిన డిగ్రీ చదువుతున్న బాలిక స్వాతి శనివారం హేర్‌డ్రై పదార్థాన్ని తాగి ఎంజిఎంలో చికిత్స పొందుతూ మృతిచెందడంతో మృతురాలి కుటుంబాన్ని స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ముందుగా బాలిక మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. బాలిక తల్లిదండ్రులు సంగి మొగిళి శాంత దంపతులను ఆమె ఓదార్చి దైర్యం చెప్పారు. అనంతరం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, స్థానిక సర్పంచ్‌తో పాటు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బొడ్రాయి వేడుకల్లో అపశృతి

**-దగ్ధమైన యాగశాల**

**-ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న భక్తులు**



మహబూబాబాద్ రూరల్, మే7, ప్రభాతవార్త

గత మూడురోజుల నుండి మండలంలోని కంబాలపల్లి గ్రామంలో సర్పంచ్ సంద వీరన్నతో పాటు గ్రామపెద్దలు భక్తిశ్రద్దల నడుమ బొడ్రాయి పునప్రతిష్ట వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా ఆదివారం బొడ్రాయి పునప్రతిష్ట వేడుకలు ముగింపు క్రమంలో ఒక్కసారిగా అగ్నిహోమం కోసం ఏర్పాటు చేసిన యాగశాల పైకప్పు బాగం నుండి మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న భక్తులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. ఆ సమయంలో ఏవరు ఏం చేయాలో అర్ధంకాని పరిస్థితి. కొంతమంది సహకారంతో దగ్ధమవుతున్న యాగశాలను ఆర్పారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని భక్తులు వాపోయారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది యాగశాల పైబాగంలో విద్యుత్ తీగలు ఉండడం వలనే ఈ ప్రమాదం జరిగిందని చెప్పగా మరికొంతమంది బొడ్రాయి వేడుకలకు బోనాలతో రాగా హారతి మంట యాగశాలకు అంటుకోవడంతో మంటలు వ్యాపించాయని తెలిపారు. ఏది ఏమైనా పెద్ద ప్రమాదమే తప్పిందని పెర్కొన్నారు.

# నత్తనడకన కొనుగోళ్లు..!



**మండలంలో ఊపందుకోని ధాన్యం కొనుగోళ్లు**

**తేమశాతం రాకపోవడంతో కొనుగోళ్లలో ఆలస్యం**

**అకాల వర్షాలతో కేంద్రాల్లోనే తడిసి మొలకెత్తుతున్న ధాన్యం**

**ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్న రైతులు**

**తక్కువ ధరకే అమ్ముకుంటున్న వైనం**

కరకగూడెం,ప్రభాతవార్త:

ఓవైపు అకాల వర్షాలు చేతి కందిన పంటను నేలపాలు చేస్తున్నాయి. పూర్తియి కొనుగోలు కొనుగోలు కేంద్రాలకు, కల్లాలకు చేరిర వారి ధాన్యాన్ని తేమ ఉందని, తడిసిందని కనకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. బారీ ఆవలతో యాసంగి, వరిసాగు చేపట్టిన రైతులు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి చివరి గింజ వరకు కొంటామని ప్రభుత్వం ప్రకటించినా 20 రోజులుగా కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. వరుసగా కురుస్తున్నఅకాల వర్షాలకు వారి పైరు గింజలతో సహా నేల రాలి రైతులకు తీవ్ర నష్టాల పాలు చేసింది. పంట నూర్పిపడి అయన ధాన్యం కల్లాలోనే తడిసి పోతుంది. తేమశాతం రాక పోవడంతో కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో చాలామంది రైతులు ఎక్కడ తమ ధాన్యం మొలకెత్తుతుందోనని, రంగు మారుతోందని ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. అదే



అదునుగా భావిస్తున్న ప్రైవేట్ వ్యాపారులు తేమ ఉందనే కారణంతో తక్కువ ధరకు కొనుగోలు చేయడం, తరుగు తీస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రంలోని తేమ నిబంధన లేకుండా వెంటనే కొనుగోలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**వెంటనే కొనుగోలు చేపట్టాలి**
**ముంజాల మల్లయ్య కరకగూడెం**



కరకగూడెం శివారులో 3 ఎకరాల్లో వరిసాగు చేశను గత వారం రోజుల క్రితం స్థానిక కొనుగోలు కేంద్రానికి ధాన్యంతీసుకొచ్చాను వరసగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి పోయింది. తేమ శాతం రావడం లేదని పచ్చిగా ఉందని ధాన్యాన్నికొనుగోలు చెయ్యడం లేదు. మరోవైపు వర్షాలకు ధాన్యం తడుస్తూ ఎండుతుండడంలో రంగుమారి మొలకలు వస్తున్నాయి. దీంతో నష్టపోయే అవకావం ఉంది. వెంటనే ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలి..

**ప్రభుత్వం ఆదుకోవాలి**
**పాయం సమ్మక్క**



అకాల వర్షాల కారణంగా పంట దెబ్బతి న్న రైతులను ప్రభు త్వం ఆదుకోవాలి మేము రాయన పేట శివారులో 6 ఎకరా ల్లో మాకుండ బం అంతా శ్రమించి వరిపంట సాగు చేసాము, తీరా పంట చేతికందే నమయానికి అకాల వర్షాలు వడగండ్ల వాన రావడంతో వరి కంకి నేలరా లింది. నీటిలో మునగడంతో ధాన్యం కుళ్లిపోయింది. గింజకూడా పనికి రాకుండా పోయింది, మా గ్రామం పరిసర ప్రాంత ప్రజల అందరి పరిస్థితి ఇలానే ఉంది. అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతులను అదుకోవాలి.

## పొంగులేటి సుధాకర్‌రెడ్డిని కలిసిన బీజేపీ నాయకులు

కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా వైరాలోని సాయిబాబా మందిర్ 14వ వార్షికోత్సవ దినరోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భాగంగా హోమం, అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు రాష్ట్ర బీజేపీ కో ఇంచార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్ కేవీ రంగాకిరణ్, ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా కోశాదికారి జల్లారపు శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు సాయికిరణ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాయపాడు గ్రామంలో శ్రీ శీతల పరమేశ్వరి నాబిశిల బొడ్రాయి, శ్రీలక్ష్మి, భూలక్ష్మి, ముత్యాలమ్మ, పోతురాజు, అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం రాయపాడు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెండేకట్ల పాపారావు, దొర పెండేకట్ల ఎర్రయ్య, పటేల్ తాటి సత్యనారాయణ, ఉప సర్పంచ్ సమ్మయ్య, గ్రామ పూజారి చిన్న పాపయ్య, ఎంఈఓ పెండకట్ల కృష్ణయ్య, గ్రామస్తులు ఎర్రయ్య, బుచ్చి రాములు రామచంద్రు, రామనాధం, నరసయ్య, నరసింహారావు, నారాయణ పెద్ద ఎర్రయ్య, వీరస్వామి, పెద్దూలయ రాంబాబు, నాగేశ్వరరావు, బుచ్చయ్య, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ప్రమాదబీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

**- టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్**

కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:

ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రతీ కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పిలుపునిచ్చారు. రూ.40 లక్షల నుంచి రూ.62 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కోసం బ్యాంకు అకౌంట్లను కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్పు చేసుకోవాలని డైరెక్టర్ (పా) ఇచ్చిన మాట మేరకు బీమా సౌకర్యం కల్పించినందుకు యాజమాన్యంకు, బానయంకు శాఖల వారికి అభినందనలు తెలిపారు. సింగరేణిలో పనిచేసే ప్రతీ కారిర్మకుడు వారి బానంయకు అకౌంట్లను కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోవాలని, దీనిద్వారా రూ.40 నుంచి రూ.62 లక్షల వరకు ప్రమాద బీమా స్కీం ప్రయోజనాలు పొందే విధంగా సింగరేణి యాజమాన్యం బ్యాంకు అధికారులతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రతీ సింగరేణి ఉద్యోగి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ జీతం పొందుతున్న బ్యాంకుకు వెళ్లి తమ అకౌంట్‌ను కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చమని ఒక ధరఖాస్తు ఇస్తే సరిపోతుందని, బ్యాంకు వారు తక్షణమే మారుస్తారని వివరించారు. ఇంతేకాక కార్పోరేట్ శాలరీ అకౌంట్‌గా మార్చుకోవడం వల్ల మరిన్ని సౌకర్యాలు, రాయితీలు కూడా ఉంటాయన్నారు. జీరో బ్యాలెన్స్ సౌకర్యం, ఇంటి రుణం, వాహన రుణం, పర్సనల్ లోన్ తీసుకున్నప్పుడు ప్రాసెసింగ్ ఫీజులో రాయితీలు ఉంటాయని, ఉచిత చెక్‌బుక్, తాత్కాలిక ఓవర్ డ్రాఫ్ట్, లాకర్స్ ఛార్జీలలో రాయితీలు, విదేశీ విద్య రుణంలో రాయితీ తదితర అనేక సౌకర్యాలు కూడా పొందవచ్చని అన్నారు. కార్మిక సంక్షేమం దృష్ట్యా యాజమాన్యం బానయంకు శాఖల వారితో చేసుకున్న చారిత్రాత్మక ఒప్పందంను హర్షిస్తూ కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ తరపున డైరెక్టర్ (పా) బలరాం, సింగరేణి యాజమాన్యంకు టీబీజీకేఎస్ అధినాయకత్వానికి, బ్యాంకు శాఖల వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన మహనీయుడు స్వర్గీయ ఎన్‌టీఆర్

**-ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు చేసి మెప్పు పొందిన ఎన్‌టీఆర్**

**-ప్రజలు మెచ్చిన పాలన అందించిన స్వర్గీయ ఎన్‌టీఆర్**

**-దేశం మినీమహానాడు సభలో దేశంనేతలు**

**-వెంకటేశ్వర్లు, వీరేశం, నర్సిరెడ్డి**

సత్తుపల్లి, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ 1982లో ఏర్పాటు చేసి 9 నెలల కాలంలోనే ప్రభుత్వ పగ్గాలు చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించిన మహానీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టీ.రామారావు అని తెలుగుదేశం క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వరరావు, తెలుగు యువత నాయకులు కాసాని వీరేశం, తెలుగుదేశం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.నర్సి రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ డా.ఎన్.టీ.రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్‌హాల్లో మినీ మహనాడు వేడుకలను



అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ మహానాడు సమావేశానికి ఖమ్మం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా ఆ పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, ఆ పార్టీ అధికార ప్రతినిధి ఎన్.నర్సి రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ యువనాయకుడు కాసాని వీరేశం హాజరై మాట్లాడుతూ .. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాడు పీడిత తాడిత బలహీన వర్గాల సంక్షేమం కోసం స్వర్గీయ ఎన్.టీ.రామారావు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆనాడు ప్రజల వద్దకు పాలన, రెవెన్యూలో ఏర్పడినటువంటి పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పేద ప్రజలకు కిలో రూ.2ల బియ్యాన్ని, కూడు, గుడ్డ, నీడ పథకాల కింద పేదలకు గృహాలు నిర్మించి ఎంతో జనరంధిక పాలన ఆనాడు ముఖ్యమంత్రి అందించారని వారన్నారు. ఎన్.టీ.రామారావు ప్రవేశపెట్టిన ప్రజల కోసం సంక్షేమ పథకాలు ఎన్నో పాలన సంస్కరణలు నేడు ఎన్.టీ.రామారావు భౌతికంగా మన మధ్య లేకపోయినా అవే పథకాలు నేడు సమాజంలో కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా వెంకటే శ్వర్లు, నర్సింహారెడ్డి, వీరేశంలు అన్నారు. నేడు రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ చేసిన వాగ్దానాలు అమలు చేయక యువతను రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ ఓట్ల రూపేణ బుద్ధి చెప్పి అందరూ దేశం తమ్ముళ్ళు, అభిమానులందరూ ఐక్యంగా ఉండి తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం యువత అధ్యక్షులు పొగాకు జయరాం, ఆ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పూల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాధం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనకాల సాంబశివరావు, స్థానిక దేశం నాయకులు బొంతు శ్రీనివాసరావు, మొరంపుడి రవి, ముప్పడి శ్యాంసుధాకర్, కంచర్ల వెంకటేశ్వరరావు, నాయుడు రామకోటేశ్వరరావు, వడ్లపూడి వేణు, జిల్లా నలుమూలల నుండి వచ్చినటువంటి దేశం నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్గలయ్య గుట్టపై బయటపడిన జైన క్షేత్రాలు, పాలరాతి శిల్పాలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రసిద్ధ అగ్గలయ్య గుట్టపై రెండు జైన మందిరాలను, పాలరాతి ముక్కలను గుర్తించినట్లు ఔత్సాహిక పురావస్తు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు. పరిశోదకుడు గతంల అగ్గలయ్య అనే వైద్యుడు ఆయుర్వేద వైద్యానికి ఉపయోగించిన రోళ్లను గుర్తించాడు. వాటి పక్కన గంటు గంటు చిత్రంగా ఉన్న గోకర్ణం అనే పాత్రను గుర్తించాడు ఇక్కడే. ఆయుర్వేద వైద్యం తయారీలో భాగంగా ఆకులు నూరడానికి ఉపయోగించిన రాతి పనిముట్టు యొక్క కొంత భాగం లభించిందన్నారు. ఈ సారి శాంతి నాధుని శిల్పం సమీపంలో మరొక ముక్కను సేకరించాడు. గుట్టపై శాంతి నాధుని శిల్పం



నుండి ముందుకు వెళ్లే తోవలో గుట్టకి తొలిచిన మెట్ల మార్గం వస్తుంది. ఈ మెట్లకు వరుసగా ఎగుడు దిగుడుగా ఉన్న సోపాన క్రమం, వరాహం, కీర్తి ముఖం, వరాహం, రెండు ఎనుగులు గంటు చిత్రంగా గీయబడి ఉన్నాయి. వీటికి పక్కన రెండు వరసల్లో చిన్న చిన్న కప్ మార్క్స్ తొలిచి ఉన్నాయి. వీటికి పై భాగంలో 9 కప్ మార్క్స్ చొప్పున మూడు వరుసల్లో ఉన్నాయి. ఈ మెట్ల మార్గం గుట్టపై ఉన్న మొదటి జైన మందిరానికి దారి తీస్తుంది. పూర్తి చూడటానికి మొరం గడ్డం వల్ల కనిపిస్తుంది. ఈ నిర్మాణానికి గుట్ట చివరి అంచుల్లో పెద్ద పెద్ద బండలను వృత్తాకారంగా అమర్చారు. వీటిపై నిర్మాణం మరో వరుస రాళ్ల నిర్మాణము మల్లీ ఇటుకల నిర్మాణం, ఇలా దశలుగా ఉంది. పైకి చేరే కొలది బోర్లించిన కుండెన వలె కనిపిస్తుంది. 18 సెంటీమీటర్ల వెడల్పు ఉన్న ఈ ఇటుకల పొడవు తెలుసుకోవాల్సి ఉంది. ఈ నిర్మాణంపై పాలరాతి ముక్కలు లభించడంతో ఇక్కడ పాలరాతితో చెక్కిన జైన శిల్పాలు గాని జైన మందిరం కానీ ఉండవచ్చును మరొక ఇటుకల నిర్మాణం గుట్ట పూర్తి ఉపరితలంపై భద్రకాళి చెరువు దిశగా కనిపిస్తుంది. ఇక్కడి కోట గోడ వక్కన మెత్తటిపాటి మట్టి కనిపిస్తుంది. వర్షానికి పర్తిగా కొట్టుకు పోయి ఆధారాలు కనిపించకుండా పోతున్నాయి. బహుశ ఇక్కడ పూల మొక్కలు కూరగాయల మొక్కలు నాటి ఉండవచ్చు. ఇక్కల లభించిన కుండ పెంకులను బట్టి చూస్తే మట్టితో నిర్మించిన ఆవాసాలు ఉండవచ్చు. జనగామ జిల్లాలోని జాఫర్‌ఘడ్ గుట్టపై ఇలాండి కుండ పెంకులతో కూడిన ఎత్తయిన మట్టి గడ్డ ఉంది.



ఇక్కడే కొన్ని కోడిద్దు ఆకారంతో ఉన్న బద్దులు కనిపించాయి. ఇవి నాలిగించుల లోతు నాలుగించుల వెడల్పు కంటే ఎక్కువగా ఉండవు. సమాంతరం పరిచిన పచ్చి ఇసుక నుండి కొబ్బరి చిప్పతో ఇసుక తీసినట్లుగా పక్క పక్కనే ఉన్నాయి. ఇలాంటివే పద్మాక్షి గుట్టపైన, జనగామ జిల్లాలోని నిడిగొండ గుట్ట, సిద్దెంకి గుట్ట, సూర్యపేటజిల్లా జలాల్పురం గుట్ట భువనగిరిగుట్ట అడుగు భాగానా కూడా పరిశోధనలో గుర్తించారు. ఈ బద్దులు రోల్లు, రాతి పనిముట్లు నూరుకునే గ్రూవ్స్‌కి కప్ మార్క్‌కి భిన్నంగా ఉండటం గమనార్హం స్థానికులు కొందరు గుర్రపు డెక్కలు అచ్చులు అని కూడా అంటారు.

**పురావత్తు శాఖ తవ్వకాలు జరపాలి....**

మహబూబ్‌నగర్ జిల్లాలోని గొల్లత్త గుడి ఒక్కటే ఇప్పటి వరకు నిలిచి ఉన్న ఏకైక జైన మందిరం. ఇప్పుడు అగ్గలయ్య గుపనంపపై ఉన్న మొరం గడ్డపై పురావస్తు శాఖ తవ్వకాలు చేపడితే ఇటుకల నిర్మాణంతో ఉన్న జైన మందిరము బయటపడే అవకాశం ఉంది. నాతో పాటు ఈ పరిశోధనలో చొల్లేటి శ్రీనివాస్, అగ్గలయ్య ట్రస్ట్ సభ్యుడు వెంకటేష్ పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి ప్రతిరూపమైన రెడ్ క్రాస్ పానల్‌ను గెలిపించడి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

అభాగ్యులకు, నిస్సహాయకులకు సేవ చేసే లక్ష్యంగా నిర్మితమైన, అత్యవసర సమయంలో ఎంతో మందికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడుతున్న రెడ్ క్రాస్ హన్మకొండ శాఖకు ఈ నెల 9న జరిగే ఎన్నికల్లో 12 మంది మేనేజింగ్ కమిటీ సభల ప్యానెల్‌కు ఓట్లేసి గెలిపించాలని పోటీదారులు విజ్ఞప్తి చేసారు. ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రం బాలసముద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోటీదారులు మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా ప్రజలకు సేవ చేయడం కోసం వివిధ రంగాల్లో ప్రముఖులైన 12మంది ఒక ప్యానల్‌గా పోటీ చేస్తున్నామని, మా పానల్‌లో సామాజిక న్యాయానికి పెద్దపీట వేసామని, అభ్యుదయ భావాలతో ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తున్న మమ్ముల్ని ఓట్లేసి గెలిపిస్తే హన్మకొండ రెడ్ క్రాస్‌ను నీతి నిజాయితీతో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోటీదారులు పొన్నాల రాంమోహన్, డా.ఎస్ విజయలక్ష్మి, డా.ఆర్.జగదీశ్వరప్రసాద్, మండల పరుశురాములు, పొన్నాల సంయుక్త కందుకూరి చంద్రమోహన్, కొయ్యడ సతీష్, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, బూర రాంచందర్, టంగుటూరి రాజేష్‌ఖాన్నా, ఆర్‌భూపాలరెడ్డి, పివి శ్రీనివాస్‌రావుతో పాటు వివిధ సంఘాల నాయకులు సాయిని నరేందర్, శివప్రసాద్, ప్రార్థసారథి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 12వరకు టీఎస్‌ఐసెట్ ప్రవేశపరీక్షకు దరఖాస్తు పొడిగింపు

ఎడ్యుకేషన్ కేయూ, మే7 ప్రభాతవార్త :


TSICET – 2023

2023 విద్యాసంవత్సరానికి ఎంబీఏ/ఎంసీఏ ప్రవేశాలు పొందుటకు గాను నిర్వహించు టీఎస్ఐసెట్-2023 ప్రవేశ పరీక్ష దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా నమోదు గడువు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 12(శుక్రవారం)వరకు పొడిగించి నట్లు టీఎస్ ఐసెట్ కన్వీనర్, విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలస్య రుసుము రూ.250తో ఈనెల 15వ తేదీ వరకు ఉన్నట్లు, అలాగే రూ.500 ఆలస్య రుసుముతో ఈనెల 18వ తేదీ వరకు ఉన్నట్లు మే నెల 12 నుంచి 15వ తేదీ వరకు అభ్యర్థులు ఎమైనా సవరణలు ఉంటే చూసుకోవచ్చునని పేర్కొన్నారు. కన్వీనర్ ప్రొ.వరలక్ష్మీ మాట్లాడుతూ మే 26, 27తేదీల్లో పరీక్ష నిర్వహించేందుకు 20ఆన్‌లైన్ ప్రాంతీయకేంద్రాల్లో (తెలంగాణ 16, ఆంధ్రప్రదేశ్‌లో 4) 75పరీక్షా కేంద్రాలు (నాలుగు సెషన్లలో) ఉన్నాయని తెలిపారు. చివరి సంవత్సరం డిగ్రీ పరీక్షలు హాజరయ్యేఅభ్యర్థులు కూడా టీఎస్ఐసెట్ 2023కి హాజరు కావడానికి అర్హలు అని తెలిపారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పర్వతగిరి, మే 7, ప్రభాతవార్త



మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్ వనిత అచుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో 2011- 13 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం జరిగింది. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆనాటి అనుభవాలను విద్యార్థులు వంచుకున్నారు. అధ్యాపకులు, రామమూర్తి, మదన్, ప్రసాద్, మోహన్, మహేందర్, రాజు, నాగేష్, కవిత, సతీష్ పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు

పర్వతగిరి, మే 7, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో గల జడ్పిహెచ్ఎస్ 2000-01 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పర్వతగిరి గ్రామ నివాసి ఐన గ్యారే కమలాకర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లో హాస్పిటల్లో చికిత్స తీసుకుంటుండగా అతడిని పరామర్శించి తమవంతు సహాయంగా 27వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలని, తొందరగా కోలుకోవాలని మంచి చికిత్స తీసుకోవాలని పదో తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు సూచించారు. ఈ కార్యక్రమంలో మారోజు రవి, అనిల్, రవీందర్, నీరటి వీరన్న, ఈరెల్లి రమేష్, శంకర్, వమ్మద్, రఫి, బాల్య మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకు కార్మికులను వెంటనే పనుల్లోకి తీసుకోవాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



అక్రమంగా యజమాన్యం తొలగించిన పెట్రోల్ బంకు కార్మికులను తిరిగి వెంటనే పనుల్లోకి తీసుకోవాలని సిఐటియు, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి డిమాండ్ చేశారు. విశ్వేశ్వర సర్వీస్ స్టేషన్ హిందుస్థాన్ పెట్రోలియం, లష్కర్ బజార్, హనుమకొండలోని గత 30 సంవత్సరాలపైబడి పనిచేస్తున్న సుమారుగా 20 మంది కార్మికులను ముందస్తు నోటీసులు ఇవ్వకుండా యాజమాన్యం వారు లీజుకు ఇచ్చామని పేరుమీద అక్రమంగా శనివారం రోజున తొలగించిన కార్మికులను వెంటనే తిరిగి పనిలోకి తీసుకోవాలని వారికి పని భద్రత కల్పించాలని గతంలో ఉన్న పద్ధతిలోనే కార్మికులతో పని చేయించుకోవాలని బంకు యాజమాన్యం స్పందించి కార్మికులతో చర్చించి కార్మికుల డిమాండ్‌ను పరిష్కరించాలని వారు కోరారు. వరంగల్ సిటీ పెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంద యాక నారాయణ, కే. దయానంద్, కేశబోయిన కొమురయ్య, బుర్ర గోవర్దన్, బి.సతీష్, ఎం.వెంకటేష్, ఎ.వెంకటేశ్వర్లు, కే.శ్రీనివాస్, ఎండి. మోయిన్, ఎం. రమ, టి.విజయ, రచన, ఎం. రేవంత్, పాల్గొన్నారు.

# కుల సంఘాల భవనాలు ఆంక్షలు లేకుండా నిర్మించాలి

– కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ డిమాండ్

**నర్సంపేట, మే 7, ప్రభాతవార్త**

పట్టణంలో కుల సంఘాల భవనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే నిర్మించాలని పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని కుల సంఘాల కమిటీ వాళ్ల భవనాలు ఆంక్షలు లేకుండా కట్టించడానికి కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని గతంలో ఎలాంటి తీర్మాణాలు లేకుండా కుల సంఘాల భవనాలు ఏవిధంగా మున్సిపాలిటిలో తీర్మానం లేకుండా నిర్మాణం జరిగాయో అదేవిధంగా నిర్మాణం జరగాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎలాంటి అభ్యంతరం లేని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనమును ఎందుకు నిర్మించలేదన్నారు. రాంనగర్ ఎస్సీ కమిటీ హాల్‌ను కూడా ఎందుకు నిర్మించలేదు, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రైవాటికీ ఎలాంటి అభ్యంరతం లేదు కదా ఎన్నికల ముందు మీరు ఇచ్చిన హామీలు మర్చిపోయారా. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలం లేక కట్ట లేదా గతంలో పేదలకు ఇండ్ల స్థలాల గురించి ఒక వ్యాపారవేత్త కొనిచ్చిన స్థలం ఎటు పోయింది. డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టడానికి ఎవరు అడ్డుపడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కుల సంఘాల పెద్దమనుషులను పిలిచి స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఎమ్మెలే పెద్ది సుదర్శన్‌రెడ్డి, స్థానిక మున్సిపల్ కమీషనర్ కుల సంఘాల భవనాలకు సంబందించిన జీవో కాపీని తీసుకొని ఆయా కుల పెద్దమనుషులకు వివరించింది. అఖిలపక్ష నాయకుల సమక్షంలో బహిరంగ చర్చకు రావాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. గతంలో మున్సిపాలిటీ చైర్మన్‌గా చేసిన నాగెల్లి వెంకటనారాయణ గతంలో గౌడ సంఘం వద్ద పలుమార్లు ముగ్గుపోసి పునాది వేసి పిల్లర్లకు సంబంధించిన సలాకులను సైతం కోసుకు తీసుకెళ్లిన చరిత్ర మీది మమ్మల్ని ప్రజలు ఎలా నమ్ముతారో, ప్రభుత్వం నిబంధనలకు మీరు విరుద్దంగా నిర్మాణం చేస్తామంటేనే కా హైకోర్టు స్టే ఇచ్చింది. కుళ్లు క్రుతంత్రాల రాజకీయాలు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేయాలనుకుంటే మీదు కాదు మీ నాయకుడు రాజకీయ భవిష్యత్ లేకుండా పోతుందన్నారు. కానీ ప్రజాసేవే ద్యేయంగా స్వాతంత్ర్య అభ్యర్థిగా గెలిచి నమ్మిన పార్టీని నమ్ముకొని ఉంటున్న ప్రజా సేవకుడు నర్సంపేట నియోజక వర్గంలో దాదాపు అన్ని కుల సంఘాల భవనాలు, దుర్గమ్మ గూడులను కట్టించిన చరిత్ర దొంతి మాధవరెడ్డిదే అన్నారు. మరో మారు మా నేత పదం ఉచ్చరించే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి లేదంటే ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, పట్టణ కార్యదర్శులు గొర్రె నవీన్, చింతల క్రాంతిరెడ్డి, ఐదో వార్డు అధ్యక్షులు పొన్నం నరసింహారెడ్డి, 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్, 14వ వార్డు అధ్యక్షులు మహ్మద్ బాబా, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి తదితరులు పాల్గొన్నారు.



# లక్షలోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలి




**నర్సంపేట, మే 7, ప్రభాతవార్త**

లక్షలోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. పట్టణంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వానాకాలంలో సాగు మరో నెల రోజులలో ప్రారంభం అవుతుందని అన్నారు. కానీ పంట రునాలు బ్యాంకులు రైతులకు ఇవ్వకపోవడంతో అధిక వడ్డీకి ప్రైవేటు వారిపై ఆధారపడుతున్నారని అన్నారు. బ్యాంకులు కొత్త టెక్నిక్‌ను పాటించి రుణాలు ఇచ్చినట్లు గణాంకాలు చూపుతున్నాయని అన్నారు. పాత రుణాలను తిరిగి కొత్త రుణాలుగా మార్చి బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేస్తున్నారని అన్నారు. 2018లో చేసిన రుణమాఫీ ప్రకటన చేసినప్పుడు రూ.21,557 కోట్లు ఉండగా, 2023 ఫిబ్రవరి 14 నాటికి ప్రభుత్వం చెల్లించినది రూ.1206 కోట్లు మాత్రమేనని అన్నారు. 2020-24 బడ్జెట్‌లలో రూ. 6,385 కోట్లు కేటాయింపు చేశారని అన్నారు. ఇంకా రూ.13966 కోట్లు ప్రభుత్వం చెల్లించాలని గుర్తు చేశారు. నాల్గో విడుత పూర్తిగా మాఫీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.కుమారస్వామి, కడియాల వీరాచారి, బీరం శ్రీనివాస్, కట్కూరి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే.అన్వర్, అమరేందర్‌రెడ్డి, బిల్లా భూపాల్‌రెడ్డి, నాంపెల్లి కేశవులు, గంగారపు లింగయ్య, శివరాత్రి సాంబయ్య, గొర్రె సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని శాంతినగర్



**నర్సంపేట, మే 7, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో 17వ వార్డు శాంతినగర్ ఏకలవ్య కాలనీలో ఈ రోజు ఉదయం నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పర్యటించి ఆ కాలనీ వాసులు ఎదురొన్కంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ వలన చాలా కాలనీల వాసులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఉంచామని చెప్పుకునే నర్సంపేట శాసన సభ్యులు మీ క్యాంపు ఆఫీసుకు అర కిలో మీటర్ కూడా లేని ఆ కాలనీలోనే ఇలా ఉంటే మారుమూల ప్రాంతాల ప్రజల సమస్యలు ఇంకా ఎలా ఉంటుందో గమనించాలన్నారు. ఇక్కడి వార్డు కౌన్సిలర్ ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. వారి ఓట్లు కావాలి కానీ వారి సమస్యల గురించి మీకు అవసరం లేదా అని ప్రశ్నించారు. 40 కోట్ల టఫీడ్స్కి ఫండ్ ఎక్కడన్నారు. సుందరంగా తీర్చిదిద్దుతాం అని గొప్పలు చేయడం కాకుండా ఇకనైనా కళ్లు తెరచి కాలనీ వాసుల సమస్యలను సైడు కాలువలను కట్టి వెంటనే కాలనీ వాసుల సమస్యలను తీర్చాలని, మున్సిపల్ కమీషనర్ వెంటనే కాలనీలను సందర్శించి వారి సమస్యలు తీసుకొని సిబ్బందితో చేపించాలని డిమాండ్ చేశారు.

# నర్సంపేట వార్త

## విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటే ఉపాధ్యాయులకు ఆనందం



**నల్లబెల్లి, మే 7, ప్రభాతవార్త**

తమ వద్ద విద్యనేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉంటే విద్యు చెప్పిన గురువులకు ఎంతో ఆనందంగా ఉంటుందని నాటి గురువులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002-2003 విద్యా సంవతస్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడంతో పాటు ప్రస్తుతం ఏయే రంగాలలో ఉన్నారన్న విషయాన్ని ఒకరితో ఒకరు పంచుకున్నారు. అనంతరం నాడు తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులు బిక్షపతి, అర్జున్‌సాగర్, యాకుబ్‌రెడ్డి, రఫీక్, చంద్రమౌళి, సరస్వతి, భద్రీనాద్, జ్యోతి, సాదిక్, తైసిన్ అనే ఉపాధ్యాయులకు విద్యార్థులు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడంతో పాటు ఉపాధ్యాయుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద విద్య నేర్చుకున్న విద్యార్థులు సమాజంలో సుస్థిరస్థానం కల్పించుకున్న నాడు ఉపాధ్యాయులకు ఎనలేని సంతోషం కలుగుతుందని ప్రతి విద్యార్థి ఎదుగుదల కోసం ఉపాధ్యాయులు దిక్సూచిగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాటి పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, పూర్వ విద్యార్థులు పిట్టల క్రాంతి, సుదగాని ప్రవీణ్, రామిని నాగరాజు, ముత్యాల రాజేందర్, క్రాంతి, కోటి, రాజు, సంపత్, స్వామి, నితీష్, స్వప్న, సుమలత, సంధ్యారాణి, భూలక్ష్మి, హైమావతి, శ్రీలత, శ్యామ్, ఓదేలు, ఆజాద్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన దొంతి



**నెక్కొండ, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరగోని కృష్ణమూర్తి కుమారుడు శ్రవణ్- అఖిల వివాహ వేడుకలకు హాజరైన నూతన వదూవరులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాళాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మాదాటి శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, మూసిన శ్రీనివాస్, కేవి.సుబ్బారెడ్డి, రావుల మహిపాల్‌రెడ్డి, అడ్వకేట్ బండి శికుమార్, సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

ఖానాపురం, మే 7, ప్రభాతవార్త

మండలంలోని బుదరావుపేట గ్రామంలోని శ్రీనీల వెంకటేశ్వరస్వామి ఆలయంలో నేటి నుండి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ మహాలక్ష్మి వెంకటరామ్ నర్సయ్య తెలిపారు. బ్రహ్మోత్సవాలు బుదవారం వరకు నిర్వహించబడుతాయని అన్నారు. ఆలయం నిర్మించి పదిసంవత్సరాల సందర్భంగా దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతాయని భక్తులందరు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు.

# కాకతీయుల గుడి.. ఎంతో ప్రతిష్ట మరీ..

**-మూడు రోజుల పాటు అంగరంగవైభవంగా సంబురాలు**

**-కాకతీయులు నిర్మించిన ఈ గుడిని అభివృద్ధి చేయాలి**



తాడ్వాయి, ప్రభాతవార్త : భక్తులు కోరిన కోరికలు తీర్చే ఉగ్రనరసింహుడి జాతరను నర్సింహుల గుట్టపై అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. కాకతీయ రాజులు 12వ శతాబ్దంలో ములుగు తాలూకాలో పర్యటించినట్లు పూర్వీకుల ద్వారా తెలిసింది. ఓరుగల్లును పరిపాలించిన కాకతీయులు, రథల్లో ఈ అడవి ప్రాంతంలో అందాలను తిలకించేందుకు వచ్చారు. గుట్టపై నర్సింహాస్వామి వెలసిన విగ్రహ రూపం ఉంది. ఈ విగ్రహం చుట్టూ ఏనుగుల సహాయంతో శక్తివంతమైన గుడిని కట్టించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు అయ్యగారు తిరువాయి ముడి లక్ష్మీనర్సయ్య ముత్తాతను పూజారిగా పెట్టారు. ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించి పూజలు చేయాలని తెలిపారు. ఈ క్రమంలో ప్రతి రెండేళ్లకు ఒకసారి జాతర నిర్వహిస్తున్నారు. అదే మాదిరిగా మే నెలలో మాఘశుద్ధ దశమి రోజున నర్సింహాస్వామికి వివాహం జరిపించి మూడు రోజుల పాటు జాతర చేశారు. తాడ్వాయి మండలం గంగారం గ్రామం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాతర నిర్వహించారు. గౌరబోయిన వంశస్తుల ఇంటి నుండి స్వామికి పట్టువస్త్రాలను సమర్పించారు. డోలు వాయిద్యాలతో గంగారం నుండి నర్సింహుల గుట్టకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు గౌరబోయిన నర్సయ్య, సమ్మయ్య, మల్లెల నాగేశ్వరరావు, యాలం విక్రం, పూనెం వేణుబాబు, పూనెం రామయ్య, యూత్ సభ్యులు, మహిళలు, ఈ జాతర ప్రతి రెండేళ్ళకు ఒకసారి జరుగుతున్నందున జిల్లా కలెక్టర్ కానీ, ఏటూరునాగారం ఐటీడీఏ పీవో కానీ చొరవ తీసుకుని గుడి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

# డ్రైవర్ దుర్మరణం చెందడం దురదృష్టకరం

**-డ్రైవర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**-ములుగు ఎస్పీ గౌస్ ఆలెం ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి సహాయం**



తాడ్వాయి, ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతంలోని పేద ప్రజలు సమస్యల్లో ఉన్నట్లయితే వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పోలీసులు సేవలందిస్తున్నారని ఈ ఆర్థిక సహాయాన్ని బట్టి తెలుస్తుంది. వారం రోజుల క్రితం జీడి వాగు వద్ద డ్రైవర్ శెట్టి రాజు, రోడ్డు ప్రమాదంలో బొలేరో వాహనం బోల్తా పడి దుర్మరణం చెందాడు. పోలీసులకు సేవ చేసేందుకు వచ్చి దురదృష్టవశాత్తు వాహనం బోల్తా పడడంతో డ్రైవర్ రాజు మృతిచెందడం జరిగింది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం స్పందించి మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. డ్రైవర్ రాజు కుటుంబంలో భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు తమ సాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా మృతుని ఇద్దరు పిల్లలు చిన్న వయస్సులో ఉన్నందున వారి విద్యాఖర్చులు అయ్యే నిమిత్తం పోలీసు శాఖ భరిస్తుందని అన్నారు. ఆదివారం రోజున తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, ములుగు సీఐ శంకర్, ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఎస్సై, వాజేడు ఎస్సై తాడ్వాయి మండలంలోని కాటాపురంను సందర్శించారు. డ్రైవర్ రాజు దినకర్మకు హాజరయ్యారు. మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ .. రాజు చనిపోవడం దురదృష్టకరమని, ఈ సంఘటన పోలీసు అధికారులను కలచి వేసిందని అన్నారు. అంతేకాకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాజు కుటుంబాన్ని ఏ లోటు రాకుండా ఆదుకుంటామని అన్నారు. కుటుంబసభ్యులు అధైర్య పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గౌరమ్మ, కాటాపురం ఎంపీటీసీ మెడిశెట్టి జయమ్మ, ఆనందం, మాజీ ఎంపీటీసీ దానుక నర్సింగారావు, ఎస్సీ కాలనీ మహిళలు, యువకులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి డా.అప్పయ్య విరాళం రూ.5 వేలు

**కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ గోవింద్ నాయక్**

ములుగు, మే 7, ప్రభాతవార్త : నిరుద్యోగుల స్టడీ మెటీరియల్స్ కోసం డిఎంఅండ్‌హెచ్ఓ డా. అప్పయ్య ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ కు ఆదివారం అందజేశారు. గ్రంథాలయం నిర్వహణ తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగులకు స్టడి మెటీరియల్స్ ను అందజేయడానికి తాను ఇచ్చిన డబ్బులు వినియోగించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. గ్రంథాలయానికి విరాళం అందజేసిన డా. అప్పయ్యకు గోవింద్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.



## వివాహ వేడుకలకు హాజరైన ఎంపీపీ



ములుగు, మే 7, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన పలువురి వివాహ వేడుకలకు ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కట్టా భూ లక్ష్మీ కుమారుడు సాయి, రశ్మిత వివాహం, ఇంజమూరి వెంకన్న-రోజా కుమారుడు అవినాష్ సుశ్మితల వివాహం జరుగగా నూతన దంపతులను వారు ఆశీర్వదించారు.

# ములుగు వార్త

## రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపన విజయవంతం

**-విగ్రహ ప్రతిష్ట, అన్నదానం, బలి, బోనాలతో ముగింపు**



గోవిందరావుపేట ప్రభాతవార్త: రాంపూర్ గ్రామప్రజలంతా ఎంతో ఉత్కంఠ భరితంగా ఎదురుచూసిన అపూర్వ ఘట్టం బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఉదయం 6:58 నిమిషాల సమయంలో వేద పండితులు డింగిరి రంగాచారి, సునారి వెంకటేశ్వర్లు నిర్ణయిత సమయానికి, అనురాధ నక్షత్రం యొక్క వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం వేలదిమంది భక్తజన సమూహం కరతాల ధ్వనుల మధ్య జై జై లక్ష్మీ భూ లక్ష్మి బొడ్రాయిలకు జేజేలు అంటూ ఆకాశ హార్మ్యాన్యాలు మారుమోగే విధంగా అపూర్వ ఘట్టం ముగిసింది. గత మూడు రోజులుగా ఎలాంటి అపశృతి చోటు చేసుకోకుండ శోభాయమానంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరగడంతో గ్రామస్తులంతా ఊపిరి పీల్చుకున్నారు. అన్నదానం, పోలిమేర, బలి, పోచమ్మ బోనాలతో ప్రతిష్టాపన కార్యక్రమం ముగిసింది. రాంపూర్ బొడ్రాయి ప్రతిష్టాపన ఆలోచన మొదలైన నాటి నుండి, ముగిసే వరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విధాలుగా సహకరించిన, కాగ్రడ్డ సతీష్‌బాబు, సుధీర్‌బాబు, బజార్ శ్యాంప్రసాద్, సామ రవణమ్మ ఆయిల్‌రెడ్డి, పగడాల వాసు రెడ్డి, ఉపేంద్ర చారి, రవీంద్రచారి, ఇరుగుపైడి, సంపెల్లి శ్రీనివాస్, మువ్వా భానుప్రసాద్‌లకు కమిటీవారు సన్మానం చేసి వీరికి సహకరించిన సహచర మిత్రులకు కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ ద్రోణాచారి ఔదార్యం

**ప్రమాద బాధితురాలికి రూ.3 వేలు అందజేత**



ములుగు, మే 7, ప్రభాతవార్త : బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బస్వోజు ద్రోణాచారి ప్రమాద బాధితురాలికి రూ. 3 వేలు అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు ఏంపెల్లి శంకర్ తల్లి ఐలమ్మ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న ద్రోణాచారి గార్డియన్ ఆసుపత్రికి వెళ్లి ఐలమ్మను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రె కుమారస్వామి, యువజన నాయకులు రేణిగుంట్ల సురేష్, మొర్రి రాజు యాదవ్, ఎనగందుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ఎమ్మెల్యే రాజయ్యకు కృతజ్ఞతలు తెలిపిన ఎర్రోళ్ల

రఘునాథపల్లి, మే7 ప్రభాతవార్త :

టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్‌ను నియమించిన సందర్భంగా తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే రాజయ్యను ఆదివారం పార్టీ నాయకులతో కలిసి హన్మకొండలోని ఆయన నివాసంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరిని కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ సైనికుడిగా పనిచేయాలని, చిన్ని చిన్న విబేధాలు ఉంటే గొడవలకు తావులేకుండా అంతర్గతంగా చర్చించుకొని పరిష్కరించుకోవాలని హితవుపలికారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మణికంఠ, పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మార్కెట్ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, పార్టీ



నియోజకవర్గ మహిళ ఇన్‌చార్జి మడ్లపల్లిసునీత, జిల్లారైతు సమన్వయ సమితి సభ్యురాలు దొనికెల రమాదేవి, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, పార్టీ సీనియర్ నాయకుడు గవ్వాని నాగేశ్వర్‌రావు, బిర్రు మధు పాల్గొన్నారు.

# భరోసా సభకు బయలుదేరిన బీఎస్‌పీ నాయకులు



స్టేషన్‌ఘన్‌పూర్, మే7 ప్రభాతవార్త :

బహుజన సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ భరోసా సభకు స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బహుజన కార్యకర్తలు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు బహుజన మేధావులు తరలివెళ్ళారు. ఈసందర్భంగా ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జి తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ సభకు ముఖ్య అతిథిగా బావిభారత ప్రధాని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి పాల్గొంటున్నారని తెలిపారు. దేశంలో బహుజన సమాజ్‌పార్టీకి ఉన్న 36ఎంపీల బలంతో ప్రత్యక్ష తెలంగాణకు మద్దతు ఇచ్చి తెలంగాణ రావడానికి కృషిచేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కేసీఆర్ దొర పాలన కొనసాగుతుందన్నారు. దీనివలన బహుజనులకు ఒరిగేదేమీ లేదని రానున్న రోజుల్లో బహుజన రాజ్యం సాధించుకొని పరిపాలన సాగేవిధంగా బహుజన తెలంగాణ అవుతుందని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన విద్య,వైద్యం, ఉపాధిరంగాలను ఉద్యోగాలను పెడచెవిన పెట్టిన ఈ ప్రభుత్వాన్ని దించేవరకు బహుజనులంతా పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మోగినపల్లి చక్రపాణి, పార్టీ సీనియర్ నాయకులు నల్ల రమేష్, సోషల్‌మీడియా ఇన్‌చార్జి జంజాల ప్రణయ్, మాదారపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి యువతికి పుస్తె మట్టెలు అందచేత



జఫర్‌గడ్, మే7 ప్రభాతవార్త :

హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఫౌండర్ హిమజారెడ్డి ఆర్థికసాయంతో మండలంలోని కూనూరు గ్రామానికిచెందిన సింగారపు శ్రీజ వివాహానికి పుస్తె మట్టెలకు హిమజారెడ్డి ఆర్థికసాయాన్ని అందించారు. తల్లిదండ్రులను కోల్పోయిన శ్రీజ వారి అమ్మమ్మ తాతయ్యల వద్ద ఉంటున్న విషయాన్ని కూనూరు గ్రామానికిచెందిన పల్లె రాజిరెడ్డి తెలుపడంతో స్పందించిన హిమజరెడ్డి శ్రీజ వివాహానికి పుస్తె,మట్టెలను అందించేందుకు ముందుకు వచ్చి అందించడంతో గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పల్లెరాజిరెడ్డి, గాదెపాక భాస్కర్, చల్ల కుమారస్వామి, సురేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటీఎఫ్ ఆధ్వర్యంలో సమ్మర్‌స్పోకెన్ ఇంగ్లీష్‌క్లాస్‌లు

పాలకుర్తి, మే7 ప్రభాతవార్త :

ఈనెల 9నుంచి 15వరకు టీఎస్ యుటీఎఫ్ పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మర్ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్‌లను ఈ సదవకాశాన్ని ఆరునుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని కోచింగ్ ఇన్‌చార్జి ఆ సంఘం జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, అకాడమిక్ సెల్ కన్వీనర్ తోట వెంకట్ కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ మండలంలోని పాలకుర్తి జడ్పీహెచ్‌ఎస్ ఉననత పాఠశాలలో ఈ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించబడుతాయని అత్యుత్తమ కోచింగ్‌గ్రామీణ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని, పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ మాట్లాడడం తప్పనిసరి కావున విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కోచింగ్‌ను టీఎస్ యుటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వీరమల్ల బాబయ్య, రమేష్, నర్సయ్య, చత్రుత పూలే అధ్యయన వేదిక సభ్యులు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కోచింగ్‌ప్రతీ రోజు ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించబడుతుందన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

పాలకుర్తి, మే7 ప్రభాతవార్త :

వడగండ్ల వానతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ పాలకుర్తిలో భారీగా కురిసిన వర్షాలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయ్యాయని, ఆరుగాలం కష్టించి పండించిన పంటలు తడవడం ద్వారా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధాన్యం మొత్తం నీటిపాలు కావడంతో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని అన్నారు. తాలుపేరుతో కేజీలు తగ్గించకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిప్రభుత్వం రైతులకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, సోమఅశోక్‌బాబు, ముస్కు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జనగామ టౌన్, మే7 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని గణేష్‌వాడ యుపీఎస్ పాఠశాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా 2000-01 సంవత్సరానికి చెందిన 7వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో 22సంవత్సరాల అనంతరం ఆనాడు విద్యాబుద్దులు నేర్పించిన ఉపాధ్యాయులైన ఎన్.ఆంజనేయులు, రాంరెడ్డి, ఎండి.జహీరొద్దీన్, ప్రభాకర్, అన్నపూర్ణ, చంద్రకళ, అరుణ, నజీమా, ఫర్జానా, జయలలితలను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్ననాటి విద్యార్థులు అందరూ ఒక్కచోట చేరి వారి మధురానుభూతులను గుర్తుచేసుకుంటు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా, పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమంను అందరూ టెన్త్, డిగ్రీ విద్యార్థులు చేసుకుంటుండగా 7వ తరగతికి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడంపట్ల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి సంతోషాన్ని వ్యక్తంచేశారు.

## పోకల శివకుమార్‌ను సన్మానించిన ఆర్యవైశ్యసంఘం

రఘునాథపల్లి, మే7 ప్రభాతవార్త :



శ్రీ విజయదుర్గా ఆలయం నిర్మాణంకోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన వైశ్యసంఘం ముద్దుబిడ్డ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ గుప్తాను మండల వైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాలువాకప్పి పూలమాలతో సన్మానం చేశారు. ఈసందర్భంగా ప్రముఖ వ్యాపార వేత్తలు మాట్లాడుతూ పోకల శివకుమార్ కృషితో దుర్గామాత ఆలయ నిర్మాణానికి శివకుమార్ గుప్తా చేసిన సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. కార్యక్రమంలో రఘునాథపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు శంశెట్టి శంకరయ్య, అధ్యక్షులు కూరెల్లి పెద్దఉపేందర్, కార్యదర్శి పడకంటి రవీందర్, కోశాధికారి మొగిళ్లపల్లి నాగరాజు, ఆర్యవైశ్యసంఘం నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం



చిల్పూర్, మే7 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఆదివారం పెండ్లినర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఈవిషయం తెలుసుకున్న గ్రామసర్పంచ్ ఏదునూరి రవీందర్ వారి కుటుంబానికి రూ.2వేలు ఆర్థికసాయం అందచేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రచ్చరవి, ఉపసర్పంచ్ కంకటి రాజన్న, గ్రామప్రజలు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్‌గా రమ్య

రఘునాథపల్లి, మే7 ప్రభాతవార్త :



బీఆర్ఎస్ రఘునాథపల్లి మండల కోఆర్డినేటర్‌గా నిడిగొండ గ్రామానికి చెందిన తిప్పారపు రమ్యను నియమిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య నియామక పత్రం అందచేశారు. ఆదివారం జరిగిన బీఆర్ఎస్‌పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో నియామక పత్రం అందచేసి మాట్లాడుతూ రమ్య సేవలు పార్టీకి ఎంతో అవసరం అని అందుకే కీలకబాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఎమ్మెల్యే రాజయ్య తెలిపారు. ఈసందర్భంగా రమ్య నియామకం పట్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలిపారు.

# ఠాగూర్ ప్రతాప్ సింగ్ మరణం తీరని లోటు

### టిడిపి రాష్ట్ర నాయకుడు చిలువేరు రవిందర్



**వరంగల్ ప్రభాతవార్త మే 07:**
వరంగల్ తూర్పు నియోజకర్గం తెలుగుదేశం సీనియర్ నాయకులు ఠాగూర్ గణేశ్ సింగ్ సోదరుడు ఠాగూర్ ప్రతాప్ సింగ్ మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటని టిడిపి రాష్ట్ర నాయకుటు చిలువేరు రవిందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం ఠాగూర్ ప్రతాప్ సింగ్ పార్థీవ దేహానికి తూర్పు టిడిపి శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా రవిందర్ మాట్లాడుతూ ఠాగూర్ గణేశ్ సింగ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు మూడు దశాబ్ధాలుగా టిడిపి అభివృద్ధికి ఎన్నోసేవలు చేశారని అన్నారు. అనంతరవ వారి కుటుంబానికి తూర్పు టిడిపి తరుపున ప్రగాడ సంతాంపం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు టిడిపి నాయకులు బజ్జూరి వీరేశం, తౌటం సంపత్ కుమార్, కంద్రాతి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భరోసా
# బహిరంగ సభకు భారీగా బిఎస్పీ శ్రేణులు



**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 07:**
బహుజన్ సమాజ్ పార్టీ ఆద్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ భరోసా బహిరంగ సభకు వర్ధన్నపేట నియోజకర్గం నుండి నియోజకర్గం అధ్యక్షులు చాతాల్ల వేణుగోపాల్ అధ్యక్షతన ప్రజలు నాయకులు కార్యకర్తలు భారీగా బయలు దేరారు. బిఎస్పీ శ్రేణులు బస్సును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ బహిరంగ సభకు పిపిఎల్ రాష్ట్ర కన్వీనర్ చాతల్ల సదానందం, నియోజకర్గ ప్రధాన కార్యదర్శి వూరి బండి ఓంకార్ యాదవ్, మండల అధ్యక్షులు మెరుగు కృష్ణ గౌడ్, బిఎస్పీ నాయకులు మేకల అభినేష్, మండల ఉపాధ్యాక్షులు నదునూరి పవన్ కళ్యాణ్, మేకల హరికృష్ణ, బూత్ అధ్యక్షులు నదునూరి విల్సన్, ఇల్లందుల పద్మ, గోవిందు దేవెందర్, దామెర పవన్ కళ్యాణ్, కట్కూరి రాహుల్, పమిండ్ల విఠల్, నదునూరి వంశీ, పుల్ల సతీష్, బాలు, దామెర మను, వంగ వినోథ్, శ్రీపాల్, ఇల్లందుల యుగంధర్, తదితరులు వెళ్లారు.

# జనగామ మేడే ఉత్సవాల్లో కార్మిక నాయకులు

**మామునూర్ ప్రభాతవార్త మే 07:**
జనగామ జిల్లాలో నిర్వహించిన బిఎన్ఆర్‌కెఎస్ మేడే ఉత్సవాలకు వరంగల్, హన్మకొండ జిల్లా కార్మికులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నామని తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా బిఎన్ఆర్‌కెఎస్ వ్యవస్తాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న పాల్గొని కార్మికుల ఐక్యత సంఘం నియమాలు సంఘ బలోపేతానికి చేయాల్సిన పనితీనేపై వివరించారని తెలిపారు. జిల్లాలో మండలాల్లో కమిటి సభ్యులను పెంచి వచ్చేనెలలో జరిగే కార్మిక రాష్ట్ర మహాసభలకు సిద్దం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమార స్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్, హన్యకొండ ఉపాధ్యాక్షులు పూసల సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజీమొద్దీన్, జిల్లా ప్రచార కార్యదర్శి పెరిపోతుల బిక్షపతి, దేవరుప్పుల బిక్షపతి, యాదగిరి, బుగులయ్య, డివిజన్ అధ్యక్షులు గొల్లెన నరేందర్, బిఎన్ఆర్‌కెఎస్ నెక్కోండ మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, మంద సురేశ్, ఎండి జమాయిల్, తదితరులు పాల్గొన్నారు.




# దామెర మైబు అశోక్
# కుటుంబానికి అండగా బిజెపి ఉంటుంది

### ఎస్సీ మోర్చా నాయకులు మార్టిన్ లూథర్



**వరంగల్ ప్రభాతవార్త మే 07:**
గ్రేటర్ వరంగల్ 13వడివిజన్ కార్పోరేటర్ సురేష్ జోషి అరాచకం నుండి దామెర మైబు అశోక్ కుటుంబానికి అండగా బిజపి ఉంటుందని ఎస్పీ మోర్చా నాయకులు మార్టిన్ లూథర్ అన్నారు. మైబుకు ఉన్న గుడిసెను ఆక్రమించి బిఆర్ఎస్ గద్దెను నిర్మించడంపై ఆదివారం ఎస్సీ మోర్చా నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో 15సంవతసరాలుగా గుడిసె వేసుకుని తన కుటుంబం ముగ్గురు పిల్లలతో ఉంటున్నాడని అన్నారు. వారు లేని క్రమంలో రేకుల షెడ్డును తొలగించి బిఆర్ఎస్ గద్దె నిర్మించడంపై అగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్బవంచిన తర్వాత సామాన్యుల బతుకులు మారుతాయని అనుకుంటే ఉన్న గూడు కోల్పోవల్సి వచ్చిందని ఆవేధన వ్యక్తం చేశారు. మైబు కుటుంబం రోడ్డుమీద పడడానికి కారణం అయిన కార్పోరేటర్, డివిజన్ అధ్యక్షులు కంచె రాజుపై భూకబ్జాకేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, 13వ డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం, 18వ డివిజన్ అధ్యక్షులు బొడ్డు రాకేశ్, 26వ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్, మహిళా నాయకురాలు సరస్వతి, అనిత, దేవిక, పొనుగోటి జక్కన్న, శర్మ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను
# జయప్రదం చేసిన బిఎన్ఆర్‌కెఎస్ సంఘం



**మామునూర్ ప్రభాతవార్త మే 07:**
బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర కమిటి కార్మిక సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లాలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా బిఎన్ఆర్‌కెఎస్ వ్యవస్తాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న పాల్గొని మాట్లాడుతూ మొక్కవోని ధీక్షగా నీతి నియమాలతో కూడిన లక్షనాలతో కార్మిక పక్షాన నిలబడడం వలనే బిఎన్ఆర్‌కెఎస్ సంఘం రెండు వసంతాలుగా పోరాటం చేస్తూ చరిత్రలో నిలబడిందని అన్నారు. రాష్ట్రంలోని కార్మికులు ఐక్యతతో ఏకతాటిపైకి వచ్చి పోరాటం చేస్తేనే కార్మికుల సమస్యలు పరిష్కరించ బడుతాయని అన్నారు. అసమర్ధ ప్రభుత్వాలను తరిమికొట్టి కార్మిక హక్కులను కాపాడుకోవాలని అందుకు బిఎన్ఆర్‌కెఎస్ ఎప్పుడూ కార్మికులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అనంతరం రాష్ట్ర భవణ నిర్మిణంకు, జిల్లాల కమిటీలకు త్వరలో జరిగే రాష్ట్ర మహాసభలకు దాతలు ఆర్ధిక వనరుల విషయంలో సహకరించి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఈ సంధర్బంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎస్‌కె అలీ, రాష్ట్ర కార్యదర్శి మధు, రాష్ట్ర కమిటి సాయకులు జిల్లా నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మకండి

**నర్సంపేట, మే 7, ప్రభాతవార్త**
కుల సంఘ ఆత్మభవనాల నిర్మాణంలో బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి పట్టణ ప్రజలు మోసపోకూడదని కాంగ్రెస్ నాయకులు స్థానిక సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ఓట్లు దండుకోవడానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పట్టణంలో ఉన్న అన్ని కుల సంఘాలకు ఆత్మ భవనాలు నిర్మిస్తానని చెప్పి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని గెలిచాడని కాంగ్రెస్ నాయకులు కోర్టులో కేసులు వేయడం వల్లనే భవనాలు ఆగాయని టిఆర్ఎస్ నాయకులు అబద్దపు ప్రచారం చేస్తున్నారన్నారు. కుల భవనాల నిర్మాణానికి సంబందించిన స్థలాలు మున్సిపాలిటి ఆధీనంలోకి పోకూడదని భవిష్యత్‌లో భవనాలు నిర్మిస్తే మున్సిపాలిటి ఆదిపత్యం ఉండకూడదనే అంశంపై కోర్టుకు వెళ్లారే తప్పా భవనాల నిర్మాణం ఆపాలని కాంగ్రెస్ ఎనాడు చెప్పలేదన్నారు. ఇప్పుడు మళ్లీ ఓట్లు వస్తున్నాయని, ప్రజల ముందుకు ఏం మొకం పెట్టుకొని పోయి ఓట్లు అడగాలనే ఉద్దేశంతో మళ్లి కుల భవనాలు నిర్మిస్తామని చెబుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. మున్సిపాలిటి అధికారుల ఎలాంటి శరతులు లేకుండా భవనాలు నిర్మిస్తే కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు.




# ఓరుగల్లు భద్రకాళి చెరువును ప్రక్షాళన చేయాలి

### గుర్రపు డెక్కతో మురికి నీరుతో వెదజల్లుతున్న ధుర్గందం
### విహార యాత్రలకు పర్యాటకులకు ధుర్వాసనతో ఇబ్బందులు
### సామాజిక న్యాయవేదిక జిల్లా ప్రదాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్



**వరంగల్ ప్రభాతవార్త మే 07:**
ఓరుగల్లు జిల్లాకే తలమానికం అయిన శ్రీ వరంగల్ భద్రకాళి చెరువును ప్రక్షాళన చేయాలని సామాజిక న్యాయవేదిక వరంగల్ జిల్లా ప్రదాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పలువురు సామాజిక కార్యకర్తలతో కలిసి శ్రీ భద్ధకాళి చెరువును పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ భద్ధకాళి చెరువు గుర్రపు డెక్కలతో మురికి కలుషిత నీరుతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని అన్నారు. ఆలయానికి ఇతర రాష్రాలతో పాటు తెలంగాణ నలుమూలల నుండి దైవ దర్శనానికి వచ్చి మొక్కులు చెల్లించు కుంటారని ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి వచ్చిన భక్తులు సాయంకాలం సేద తీన్చుకుంటారని అన్నారు. పరపతి సంఘాల తరుపున ప్రజలు, పాఠశాలల తరుపున విధ్యార్థులు, సెలవు దినాల్లో కుటుంబాలతో విహార యాత్రలకు వస్తారని అన్నారు. అలాంటి భధ్రకాళి చెరువుపై అధికారులకు, పాలకులకు ప్రజాప్రతినిధులకు పట్టింపు లేకుండా పోయిందని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాజకాయ నాయకులు వాణిజ్య వ్యాపార వేత్తలు ప్రముఖులు సినీరంగాల వారు సెలబ్రెటీలు నిత్యం ధర్శనానికి వస్తారని అన్నారు. ఎండోమెంటల్ అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి చెరువును ప్రక్షాళన చేసి గుర్రపు డెక్కను తొలగించాలని మురికి కలుషిత నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కార్యకర్తలకు అండగా బిజెపి ఉంటుంది

### రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 07:**
పార్టీ కార్యకర్తలకు వారి కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా బిజెపి ఉంటుందని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కరాంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు. ఇటీవల మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధళిత మోర్చా మండల అధ్యక్షులు గాజుల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బండి సంజయ్ వారి నలుగురు పిల్లలకు యాభైవేల రూపాయల నగదు బిజెపి మండల నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, మండల పార్టీ నాయకులు ఆడెపు శ్రీవర్ధన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోరె కార్తీక్, ఉపాధ్యాక్షులు పల్లెపాటి మధుకర్, వీరమల్ల కృష్ణారెడ్డి, వెంకటేశ్ యాదవ్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# నిరుద్యోగ గర్జనను విజయవంతం చేయండి

**చొప్పదండి ప్రభాతవార్త:**
హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించే నిరుద్యోగ గర్జనను విజయవంతం చేయాలని చొప్పదండి కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయిని చూపిందని తెలంగాణ వస్తే ఇంటింటికి ఒక ఉద్యోగం వస్తుందని



తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న నిరుద్యోగులకు నేడు నిరాశ ఎదురైందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం తోనిరుద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నిరుద్యోగులకు ఎన్నో ఉద్యోగాలు కల్పించామని ఈ ప్రభుత్వ హయంలో నిరుద్యోగులు నిరాశ నిస్పృహులతోనే కొట్టు మిట్టుడుతన్నారని అన్నారు. సరూర్ నగర్‌లో నిర్వహించే నిరుద్యోగ గర్జనకు ప్రియాంక గాంధీ హాజరౌతున్నారని చొప్పదండి పట్టణం నుండి నిరుద్యోగులు అదిక సంఖ్యలో స్వచ్ఛందంగా తరిలి రావాలని పిలుపునిచ్చారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**- ఆర్థిక సహాయం**



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండల కేంద్రానికి చెందిన గెల్లు రమ ఇటీవల మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ నీల కుమార్ ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని 3వేల ఆర్థిక సహాయం అందించారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత



**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం చల్లూరు గ్రామ మానేరు వాగు నుండి హుజురాబాద్ కు చెందిన పల్లపు రాజు ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ తో ఇసుకను అక్రమ రవాణా చేస్తుండగా సమాచారం అందుకున్న ఎస్ఐ కె. శేఖర్ రెడ్డి పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఆదివారం తెలిపారు.

## ఘనంగా సాగిన శ్రీ హనుమాన్ శోభాయాత్ర



**శంకరపట్నం, ప్రభాత వార్త:**
మండలంలోని కన్నాపూర్ గ్రామంలో గల శ్రీ వాలి సుగ్రీవ ఆంజనేయ దేవాలయం నుండి హనుమాన్ శోభాయాత్ర ఆదివారం భక్తులతో కన్నాపూర్ గ్రామ ప్రధాన వీధుల గుండా విహరిస్తూ శ్రీ హనుమాన్ దీక్ష భక్తులు అత్యంత వైభవోపేతంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు వీణవంకలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**వీణవంక, ప్రభాత వార్త:**
నేడు వీణవంక మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడుతుందని దీనికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హాజరవుతున్నట్లు ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి మండలంలోని బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## మంత్రి కెటిఆర్ సభకు కదులుతున్న పాలకుర్తి

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖల మంత్రి కెటిఆర్ సోమవారం గోదావరిఖనిలో జరుగనున్న రామగుండం నవ నిర్మాణ బహిరంగ సభకు వస్తున్న నేపథ్యంలో పాలకుర్తి మండలం నుంచి జన సమీకరణకు భారీ ఏర్పాట్లు జరిగాయి. గత రెండు రోజుల క్రితమే కెటిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రజాప్రతినిధులందరితో సమావేశం అయ్యారు. అందరికీ గ్రామాల వారీగా జన సమీకరణ పెద్ద ఎత్తున చేయాలని ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే సోమవారం గోదావరిఖనిలో జరుగనున్న సభకు ప్రజాప్రతినిధులు భారీగా జనాన్ని తరలిస్తున్నారు. గ్రామానికి ఒకటి, రెండు బస్సుల ద్వారా జనాన్ని తరలిస్తున్నారు. అలాగే కొంత మంది స్వచ్ఛందంగా మోటార్ సైకిళ్ల మీద సభకు తరలివెళ్తున్నారు. ఈ సభను జయప్రదం చేసేందుకు సర్పంచ్‌లు కూడా ఆసక్తి చూపుతున్నారు. వీరికి తోడు ద్వితీయ శ్రేణి నాయకులు కూడా జన సమీకరణకు తమ వంతు పాత్రను పోషిస్తున్నారు. ముఖ్యంగా వేంనూర్ సర్పంచ్ కోల లత, కుక్కల గుడూర్ సర్పంచ్ చందర్, జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్, గుడిపల్లి, జయ్యారం సర్పంచ్‌లు నర్సమ్మ, కొప్పు పుష్పలత, రాజేశం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మల్లెత్తుల శ్రీనివాస్, వైస్ ఎంపిపి ఎర్రం స్వామితోపాటు బసంతనగర్ సర్పంచ్ వేణుగోపాల్ రావు తదితర సర్పంచ్‌లంతా సభను జయప్రదం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

## నానా అవస్థలు పడుతున్న రైతులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
తెలంగాణలో కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు అకాల వర్షాల వల్ల తాలు, తేమ పేరుతో మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తున్నారని, ఒక బస్తాకు 40 కిలోల బస్తా బరువు 750 గ్రాములు తరుగు తీసి తూకం వేయాల్సి ఉండగా, మిల్లర్లు 2 నుంచి 5 కిలోల వరకు రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని అధికంగా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో పోసిన వడ్లు తడిసి ముద్దవుతుంటే మరో పక్క వరి కోయని పొలాలువర్షాల దాటికి వడ్లు రాలి, వరి నేల కొరిగి రైతులు నష్టపోతున్నారని అన్నారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు పిఎస్. విజయ్ కుమార్, కోదాది ప్రశాంత్ తదితరులున్నారు.

## వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా చీకట్ల కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా చీకట్ల కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బత్తుల భూమయ్య దూస లక్ష్మినర్సయ్య, గుర్రం ఇంద్రసేనారెడ్డి, గుర్రం సంజీవరెడ్డి పరిశీలకులుగా ఎన్నికలను నిర్వహించగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు గౌరవ అధ్యక్షులుగా ఇప్పనపల్లిహరికిషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ కరుణ, ఉపాధ్యాక్షులుగా మహేశుని మల్లేశం, అనుమండ్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా తాటిపెల్లి అంజయ్య, కోశాధికారిగా దూస రాము, సంయుక్త కార్యదర్శిగాఎండి జహీరోద్దిన్, ముఖ్య సలహాదారులుగా గుర్రం ఇంద్రసేనారెడ్డి, గుర్రం సంజీవరెడ్డి, దండె లింగన్న, బత్తుల భూమయ్య, దూస లక్ష్మినర్సయ్య, కొల్లూరి ఆనందం, కార్యవర్గ సభ్యులుగా ఎలిగేటి సురేష్, మొలుమూరి రమేష్, మంచాలమోహన్, మంచికట్ల విఠల్, సిరిపురం రాజు, బొల్లం సాంబమూర్తి, పిట్టల లచ్చన్న, ఎలిగేటి నాగరాజు, సిరిపురం తిరుపతి, తొడుపునూరిలక్ష్మయ్య, తదితరులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ సంఘఅభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. వారి ఎన్నికకు సహకరించిన వారికికృతజ్ఞతలు తెలిపారు.

## వోపా నియోజకవర్గ అధ్యక్షునిగా గుగ్గిళ్ల లక్ష్మణాచారి



**చొప్పదండి ప్రభాతవార్త:**
జిల్లా విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షునిగా గుగ్గిళ్ల లక్ష్మణచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో నూతన నియామకాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ప్రతినిధులు గద్దె సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యాక్షులు గజ్జెల హరిహరచారి, దుంపేటపెల్లి లక్ష్మినారాయణ, గాలిపెల్లి శంకరయ్య, వారి ఆద్వర్యంలో ఎన్నికలను నిర్వహించగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షులుగా గొల్లపల్లి రమేష్, ముమ్మడి హరికృష్ణ, కొటగిరిశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ఇదులాయి నాగభూషణం, మునింద్రాచారి, లక్ష్మణాచారి, ఆర్థిక కార్యదర్శిగా గొవులకొండ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోవులకొండ అనిల్, కార్యవర్గ వర్గ సభ్యులుగా వడ్లూరి బ్రహ్మానందం, ఆదిశేషాచారి, చిలుకునూరి మహేష్, చామనపల్లి శ్రీనివాస్, ఎర్రోజు వేణు, తదితరులు ఎన్నికయ్యారు.

# నిరుద్యోగ జంగ్ సైరన్‌ను విజయవంతం చేయాలి



**కొడకండ్ల, మే7 ప్రభాతవార్త :** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో భారత జోడో కార్యక్రమానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై, పేపర్‌లీక్‌లకు నిరసనగా నిరుద్యోగ జంగ్ సైరన్ సభ, సరూర్‌నగర్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించనున్న సందర్భంగా ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ వస్తున్న తరుణంలో మండల ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేసి ప్రతి గ్రామం నుంచి భారీగా జనసమూహంతో స్వచ్ఛందంగా వెళ్లి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మసూరం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంజయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భిక్షపతి, మైనార్టీ సెల్ అధ్యక్షులు కలీమ్, బీసీసెల్ అధ్యక్షుడు రమేష్, శ్రీనివాస్, రాజు, యాకేష్, పరామేశ్వరం, భూక్యశ్రీనివాస్, మనోహర్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

# దళితులను దోపిడి చేసిన ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయాలి




**స్టేషన్‌ఘన్‌పూర్, మే7 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలో ఆరవ రోజు మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన, నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలకు మహాజన సోషలిస్ట్‌పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నలమెల ఏలియా పాల్గొని దీక్షలను ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏలియా మాట్లాడుతూ మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలకు కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ తరుపున పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. అవినీతి చేస్తే కన్న కొడుకైనా ఉపేక్షించనన్న కేసీఆర్ దళితబంధులో అవినీతిచేసిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. దళితుల వద్ద దళితబంధు ఆశపెట్టి రెండునుంచి మూడులక్షలు వసూలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో జిల్లానాయకులు జేరిపోతుల సుధాకర్, సందెన రవీందర్, ఎంఎస్‌పీ వివిధ మండలాల నాయకులు గాదె శ్రీధర్, అరూరి శ్రీనివాస్, రడపాక ఆదాం, తాళ్లపల్లి ఎల్లయ్య, గండి సురేష్, చింతా భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విఓఏల న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలి



**గార్ల, మే7 ప్రభాతవార్త:** గత20 ఏండ్ల నుండి అతితక్కువ జీతాలతో వెట్టిచాకిరి చేస్తున్న విఓఏల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి తాడబోయిన శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు స్థానిక నెహ్రూసెంటర్‌లో తెలంగాణ ఐకెపి విఓఏల సంఘం ఆద్వర్యంలో(సిఐటియు) ఆద్వర్యంలో 21రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె శిభిరాన్ని ఆయన ఆదివారం సందర్శించిన తమ సంఘీభావం ప్రకటించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం విఓఏలకు తక్కువ వేతనాలు చెల్లిస్తు వెట్టిచాకిరి చేయించుకుంటుందని, కనీసవేతన చట్టప్రకారం ప్రతికార్మికుడికి నెలకు 26వేల రూపాయలు చెల్లించాలన్నారు. తక్కువ జీతాలతో కుటుంబాలు గడవక ఆర్ధికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి విఓఏల న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మేచేస్తున్న విఓఏలకు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. సంఘీభావం తెలిపినవారిలో సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ వారితోపాటు ఉన్నారు. విఓఏల సంఘం రాష్ట్రుపాద్యక్షురాలు కందుల శోభరాణి, మండల అద్యక్షురాలు బి.ఉమా, కార్యదర్శురాలు మోడెం వినోద, విఓఏలు తాళ్ళూరి కల్పన, అనిత, వీరలక్ష్మీ, లక్ష్మీ, అరుణ, మాలతి, సరోజ, వెంకటలక్ష్మీ, శ్రీజ, సరిత, విజయ్‌కుమార్, శ్రీను, తదితరులు సమ్మేలో ఉన్నారు.

# కార్యదర్శులకు ఉద్యోగభద్రత కల్పించాలి



**గార్ల, మే7 ప్రభాతవార్త:** ప్రొబిషయన్ కాలం పూర్తియైనా పంచాయితీ జూనియర్ కార్యదరుశులతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని తక్షణమే జూనియర్ పంచాయితీ కార్యదర్శులను క్రమబద్దీకరించి ఉద్యోగభద్రత కల్పించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అద్యక్షులు కిషన్‌నాయక్, కార్యదర్శి కబ్బాకుల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాపిత సమ్మేలో భాగంగా స్ధానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారానికి 10వరోజుకు చేరుకుంది. క్రమబద్దీకరించాలని డిమాండ్ చేస్తు సమ్మేలో వంటవార్పు కార్యక్రమంతో విన్నూత్నరీతిలో ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ఉద్యోగభద్రతకు నోచుకోకుండా గత 3యేండ్లుగా పంచాయితీలలో సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్నా మని, పరిమితి కాలం పూర్తియైనా ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శు లను క్రమబద్దీకరి ంచకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్యదర్శుల ఆవేధనను ఆలకించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు కిరణ్, క్రాంతికుమార్, రమేష్, వెంకటేష్, నరసింహరావు, కుమార్, అభిలాష్, మహేష్, సురేందర్, కిషోర్, వెంకటేష్, మంగిలాల్, రాజేందర్, అనిల్, వెంకటేశ్వర్లు, రమేష్, తదితరులున్నారు.

పాలకుర్తి వార్త

## భక్తిశ్రద్దలతో గ్రామదేవతలకు బోనాలు సమర్పించిన మహిళలు



**రఘునాథపల్లి, మే7 ప్రభాతవార్త :** గ్రామదేవతల పండుగను పురస్కరించుకుని ఆరవ రోజు సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ గ్రామదేవతల ఆలయాల వద్ద గ్రామంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో బోనాలను అమ్మవార్లకు సమర్పించి గ్రామంలోని ప్రజలను పిల్లపాపలతో పాడిపంటలతో చల్లంగా చూడుతల్లి అంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్, జడ్పీటీసీ బొల్లం మణికంఠ, కూరెల్లి ఉపేందర్, మార్కాల వెంకటరెడ్డి, పోరెడ్డి రాఘవరెడ్డి, శత్రాసి రాములు, సిహెచ్.శ్రీహరి, కల్పగూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**రఘునాథపల్లి, మే7 ప్రభాతవార్త :** మండలంలోని కోమల్ల జడ్పీహైస్కూల్‌లో రెండు దశాబ్దాల అనంతరం పదవ తరగతి విద్యను అభ్యసించిన 2005-06బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గ్రామసర్పంచ్ బొల్లంపల్లి మంజుల మధుసూదన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈసందర్భంగా ఆనాడు విద్యాబుద్దులు నేర్పించిన ఆనాటి ఉపాధ్యాయులైన పెండ్లి సత్తిరెడ్డి, శ్రీనారాయ విరప్ప రమేష్, ఏలకవ్య, గోపాలకిషన్‌రావు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలాగే సహచర విద్యార్థిని గ్రామసర్పంచ్ కావడంతో పూర్వ విద్యార్థులు కలిసి గ్రామసర్పంచ్ బొల్లపల్లి మధుసూదన్ దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం వారి మనోభావాలను ఒకరినొకరు పంచుకున్నారు. కార్యక్రమంలో రమేష్, నరేష్, సతీష్, అనిల్, రాంబాబు, రాధాకృష్ణ, వాసుజీవ్, రవి, అరవింద్, మంజుల, సంఖ్య,రాధిక, అరుణ, వెన్నెల, ఉమ, పాల్గొన్నారు.

## గాలిదుమారంతో విరిగిపడిన చెట్లు

**గార్ల, మే7 ప్రభాతవార్త:** అకాలంగా ఉరుములు, మెరుపులు, గాలిదుమారంతో మండలంలో కురిసిన వర్షాలకు ఆదివారం గార్ల డోర్నకల్ రోడ్డుపై భారిగా విరిగిపడిన చెట్లు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. విషయాన్ని తెలియడంతో ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, ఎస్సై బాణోత్ వెంకన్న హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొని పోలీస్‌సిబ్బంది, యువత సహకారంతో గార్ల డోర్నకల్ రోడ్డుపై కిలోమీటరు మేరా రోడ్డుపై విరిగిపడిన భారి చెట్లు, కొమ్మలను ట్రాక్టర్లతో వెంటనే తొలగించి ట్రాఫిక్ అంతరాయాన్ని తొలగించారు. రోడ్డుపై విరిగి పడిన చెట్లను తొలగించిన ఎస్సై, పోలీస్ సిబ్బంది, ఎంపిపిని, యువతను వాహనదారులు ప్రసంశించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# డిస్మిస్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి




*కోల్‌బెల్ట్, మే07, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో పలు కారణాలతో డిస్మిస్ అయిన 46 మందికి తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఎక్కడ లేని విధంగా భూపాలపల్లి ఏరియాలో మాత్రం 46 మంది కార్మికులను అకారణంగా డిస్మిస్ చేయటం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సింగరేణి డైరెక్టర్ ఫా బలరాం నాయక్‌ను కలసి 46 మందికి ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్ని యూనియన్‌లు కోరటం జరిగిందని అన్నారు. డిస్మిస్ కార్మికుల విషయంలో కమిటీని వేసి తగు నిర్ణయం తీసుకుంటామని డైరెక్టర్ హామీ ఇవ్వటం జరిగిందన్నారు. డిస్మిస్ అయిన కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, ఇందుకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక నాయకులు చంద్రగిరి శంకర్, నామాల శ్రీనివాస్, పోతుల నరసయ్య, చంద్రశేఖర్, జమ్మికుంట రమేష్, యుగేందర్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై దాడుల పట్ల ఖండన

*భూపాలపల్లిరూరల్, మే07, ప్రభాతవార్త*




టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కోటగిరి సతీష్, యూత్ అద్యక్షుడు బండ శ్రీకాంత్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు ఉభయ రాష్ట్రాల కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్ ప్రకటించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న నాయకులను అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీస్‌స్టేషన్‌కు రమ్మని పిలిచి దాడి చేయటం దుర్మార్గమని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సుంకరి రాంచంద్రయ్య, అంబాల శ్రీనివాస్, బేతెల్లి మదుకర్‌రెడ్డి, బౌతు రాజేష్, కాగితోజు రమణాచారి, పిప్పాల రాజేందర్, రాజిరెడ్డి, సోతుకు సమ్మయ్య, బానోతు రాములు, బౌతు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆద్వర్యంలో కోతులకు ఆహారం పంపిణీ

*భూపాలపల్లి, మే07, ప్రభాతవార్త*



భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భూపాలపల్లి ఆద్వర్యంలో ఆదివారం అటవీ ప్రాంతంలోని కోతులకు ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఎండాకాలంలో కోతులకు ఆహారం దొరకక ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున మానవతా దృక్పదంతో భూపాలపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆహార పదార్థాలను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం లీడర్ డి సంజీవరావు, వి శ్రీనివాసరావు, తొట్ల స్వామి, సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

*భూపాలపల్లిరూరల్, మే07, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలం మోరంచపల్లి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాంపూర్ గ్రామానికి చెందిన చెరుకు సిద్దయ్య (48) అక్కడికక్కడే మరణించాడు. మోరంచపల్లి గ్రామ సమీపంలోని బ్రిడ్జివద్ద ఆదివారం కారు బైక్ డీకోన్న సంఘటనలో సిద్దయ్య అక్కడికక్కడే మరణించగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సిపిఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా మాదవ్‌నాయక్

*భూపాలపల్లి, మే07, ప్రభాతవార్త*



కోలిండియాలో సీపీఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా ఏబికేఎంఎస్ (బిఎంఎస్) తరపున పి మాదవనాయక్ ఎంపిక చేయటం జరిగిందని భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్, కార్యదర్శి వెలబోయిన సుజేందర్ తెలిపారు. జాతీయ బొగ్గు గనుల పరిశ్రమల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఏబికేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి సుధీర్ గురుడే కోలిండియా సీపీఆర్ఎంఎస్ ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా మాదవనాయక్‌ను నియమించటం జరిగిందన్నారు. ఈ మేరకు ఉత్తర్వులను కోలిండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌కు పంపించటం జరిగిందని వెల్లడించారు. ఈ నియాకంకు సహకరించిన కొత్తకాపు లక్ష్మారెడ్డికి భూపాలపల్లి బ్రాంచీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజాలు

**-రూ.50 వేల విరాళం**

*చిట్యాల, మే 07, ప్రభాతవార్త*



మండలంలోని జడల్‌పేట భీష్మనగర్‌లలో జరుగుతున్న భూలక్ష్మి మహాలక్ష్మి పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన ఎంతో వైభవపేత ంగా జరుపుకుంటున్నారు. గ్రామాస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి పూర్ణితులవుతున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా పాడిపంటలతో సుబిక్షంగా ఉండాలని దేవతలను వేడుకున్నారు. అనంతరం విగ్రహాల దాతగా రూ 50 వేల నగదును విరాళంగా ఇచ్చారు. సర్పంచ్ కామిడి రత్నాకర్ రెడ్డి గ్రామ పెద్దలు విరాళాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే వెంటా ఎంపిపి దావు వినోద వీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాపోలు వీరా మోహన్ పుట్టిన రోజు వేడుకలు

*చిట్యాల, మే 07, ప్రభాతవార్త*



జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ గారి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో పద్మశాలి మండల అధ్యక్షుడు, జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కట్కూరి నరేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర చేనేత పద్మశాలీల ఐక్యత కొరకు ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ కొనియాడారు. శ్రీ మార్కండేయుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటి ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సామల ధనంజయ, కొక్కుల రాములు. సామల కృష్ణస్వామి చింతకింది దశరథం. ఈగ మార్కండేయ క్యాతం రాజు, నాగుల శ్రీనివాస్ చింతల మహేందర్, కట్కూరి రాజు, పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదు

**-మాజీ ఎంపిపి బందెల స్నేహలత నరేష్**

*టేకుమట్ల, మే 07, ప్రభాతవార్త*

మహిళ పై గౌరవం లేకుండా అనుచిత వాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని అనుచిత వాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని బిఆర్ఎస్ నాయకురాలు మాజీ ఎంపిపి బందెల స్నేహలత నరేష్ హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ నాయకులకు అనుభవ రాహిత్యం ఉందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పార్టీలు నేతలు వ్యక్తి గత దూషణలకు వెళ్లడం సరికాదని హితవు పలికారు. కాంగ్రెస్ నాయకులు తమ పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని వివరించారు. కొనుగోలు చేసిన భూములను ఆక్రమించారని ఆరోపించడం అవివేకమని మండిపడ్డారు. నాయకులు చేస్తున్న అసత్యపు ఆరోపణలను తోషిపుచ్చకుండా కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణరావు తమ పై చేస్తున్న అసత్యపు ఆరోపణలను వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తి గత దూషణలకు వెళ్లి మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇకమీదట ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే ప్రతిఘటించడం తప్పదని హెచ్చరించారు.



# నిరుద్యోగ యువగర్జనను విజయవంతం చేయాలి



**మహబూబాబాద్, మే7, ప్రభాతవార్త**

నేడు హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో తలపెట్టిన నిరుద్యోగ యువగర్జనలో భారీగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని జాతీయ ఆదివాసి సంఘం వైస్‌చైర్మన్ తెజావత్ బెల్లయ్యనాయక్ కోరారు. ఈ యువగర్జనలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంకగాంధీ హాజరవుతున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల్లో మొత్తం 224 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 140సీట్లు గెలుపొందడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి పాలనలో విసుగు చేందిన ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి అధికారంలోకి రాగానే నిరుద్యోగులను దగా చేసిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగభృతి ఇస్తానని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని హామి ఇచ్చి ఇప్పుడు ఆ మాటే మాట్లాడడంలేదని విమర్శించారు. ఒకలక్షా తొంబై ఆరువేల ఉద్యోగాలు రాష్ట్రంలో ఖాలీగా ఉన్నాయని బిశ్వాస్ కమిటీ నివేదిక ఇచ్చిన వాటిని భర్తీ చేయలేకపోతున్నారన్నారని, సింగరేణి ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదని ఆరోపించారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ఇంతవరకు ఒక్క డిఎస్సి కూడా వేయలేదని, గురుకుల ఉద్యోగాలను కూడా పూర్తిచేయలేదని అన్నారు. ఉద్యోగాలకు చదువకుండా తెలంగాణ ఉద్యమం కోసం 15సంవత్సరాలుగా పాల్గొని రాష్ట్రం వచ్చాక ఒక్క ఉద్యోగం కూడా రాకపోవడంతో నిరుద్యోగులు మనస్తాపంతో గుండెపోటు వచ్చి మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జిల్లా కేంద్రానికి చెందిన కదుదుల జనార్ధన్ ఉద్యోగాల కోసం నిరంతరం చదువుతూ ఇతరులను ప్రేరెపిస్తూ ఇక తెలంగాణలో ఉద్యోగాలు రావని మనస్తాపంతో గుండెపోటుతో మరణించాడని గుర్తుచేశారు. అదేవిధంగా బొడ సునిల్, సాగర్ అనే వ్యక్తులు కూడా మరణించారని ఇలా ఎంతమంది మరణిస్తే ఉద్యోగాలు ఇస్తారో సిఎం కేసీఆర్ జవాబు చెప్పాలని ప్రశ్నించాడు. మరణించిన వారి కుటుంబంలో ఒక ఉద్యోగం ఇస్తానని, ఎక్స్‌గ్రెషియా ఇస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఏ ఉద్యోగంలోనైనా ప్రోబెషన్ పిరియడ్ 1,2 సంవత్సరాలు ఉంటాయని కాని తెలంగాణలో పంచాయతీరాజ్ సెక్రటరీలకు నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా వారు గత పది రోజుల నుండి సమ్మె చేసున్నా రెగ్యులర్ చేయకపోవడం బాధకరం అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో నాలుగు సంవత్సరాల ప్రోబెషన్ పిరియడ్ లేదని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో అంగన్‌వాడీలను, ఆశావర్కర్లను ఆదుకుంటామని భరోసా ఇచ్చి ఇప్పుడు వారిని కూడా తెలంగాణ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులను తప్పకుండా ఆదుకుంటామని హామి ఇచ్చారు. ఆర్టీసి కార్మిక సంఘాలను రద్దు చేసిన చరిత్ర తెలంగాణ ప్రభుత్వానిదేనని అన్నారు. చిన్నచిన్న తప్పులను చూపి వారిని ఉద్యోగం నుండి తీసేసి కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికెషన్ ఇవ్వడం లేదన్నారు. తెలంగాణలో నియంతృత్వ పాలన కొనసాగుతుందన్నారు. 32వేల మంది తెలంగాణ ప్రజలు ఆంధ్రాలో ఉద్యోగాలు చేస్తున్నారని వారిని తెలంగాణకు ఎప్పుడు తీసుకోస్తారో సిఎం కేసీఆర్ చెప్పాలన్నారు. బయ్యారం ఉక్కుపరిశ్రమ విభజన చట్టంలో ఉన్నా దానిని ఎందుకు ఏర్పాటు చేయడంలేదని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేస్తే 20వేల మందికి ఉద్యోగాలు కల్పించవచ్చున్నారు. కేంద్రంలో బిల్లు పెట్టినప్పటికీ దానిని అమలుచేపించుకోలేని దీన స్థితిలో కేసీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇలా ప్రజలను మోసం చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గునపాఠం చెబుతారని హెచ్చరించారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మరిపెడ, మే7, ప్రభాతవార్త**

పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వంగా ఆదివారం నిర్వహించారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన 2003-04 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 19ఏళ్ల నాటి తీపి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. ఒకరికి ఒకరు అప్యాయంగా పలకరించుకొని యోగా క్షేమాలను తెలుసుకున్నారు. అనాటి గురువులైన రేపాల యాదయ్య, రాచకొండ రామచంద్రయ్య, మెంచు అశోక్, విశ్వనాథ్, బయ్య ఉపేందర్, పొతుల జనార్ధన్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుచేసుకొని కడుపుబ్బ నవ్వుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగానాయక్, రమేష్, దేవేందర్, నందకిషోర్, సుమన్, ప్రదీప్, అక్బర్, వెంకటేష్, ప్రబాకర్, రాము, రెడ్య, గీత, శ్రీను, కళ్యాణి, ఉమ, నీల, అనిత, సరోజ, స్వాతి, రేణుక, భాగ్యలక్ష్మి, వీరన్న, రామ్, కిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరు ఐక్యంగా పోరాడాలి



**కురవి, మే7, ప్రభాతవార్త**

కార్మికులందరు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు. ఆదివారం మేడే వారోత్సవాల్లో భాగంగా పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో మండలంలోని బలపాలలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆకుల రాజు మాట్లాడుతూ.. మేడే స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం మండలంలోని హజరియా తండాలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేడి కోటయ్య, నల్లపు సుధాకర్, బూర్గుల లక్ష్మణ్, పిట్టల దర్గయ్య, మాలోత్ కిషన్‌నాయక్, గోపి, మోహన్‌రావు, సుభద్ర, వెంకన్న, పున్నం వెంకన్న, వేణు,ఉమ,స్వరూప, వెంకన్న పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం



**కురవి, మే7, ప్రభాతవార్త**

మండలంలోని రాజోలు గ్రామంలో సిపియం పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అర్ధరహిత విమర్శలు చేయడం నీచరాజకీయాలకు నిదర్శనమని సర్పంచ్ షేక్ మస్తాన్, బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు ఈడిగపల్లి వీరేందర్‌లు విమర్శించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సిపియం పార్టీ నాయకులు మహబూబాబాద్‌లో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని వేల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. నిత్యం ప్రజల కష్టాలో పాలుపంచుకునే బిఆర్ఎస్ నాయకులను విమర్శించడం తగదన్నారు. ఇప్పటి నుండి సిపియం నాయకులు చౌకబారు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కొలకొట రాము, బస్వ వీరేష్, రంగనాయకులు, యాదగిరి, ఉపేందర్, వెంకన్న, సతీష్, నాగన్న, రవి, వెంకటేష్, వెంకన్న, రాంమూర్తి, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే7, ప్రభాతవార్త**

ఈ నెల 14న జరిగే హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఆదివారం స్థానిక మార్వాడిసత్రంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. బోయినపల్లి లక్ష్మణ్‌రావు, శ్యాంసుందర్‌శర్మ, బద్రినాథ్, హిందూభారతి, సిరికొండ సంపత్, చిరంజీవి, వీరమల్ల ప్రేమ్‌నాయుడు, సురేష్, శ్రీకాంత్ ఉన్నారు.

## ఫలించిన ఎంపి కవిత కృషి

### మణుగూరు వరకు రైలును పొడిగిస్తూ ఉత్తర్వులు

**మహబూబాబాద్, మే7, ప్రభాతవార్త**



మణుగూరు ప్రజల విజ్ఞప్తి మేరకు పలుమార్లు రైల్వే జనరల్ మేనేజర్‌ను వ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత కలిసి వినతిపత్రాలను అందజేశారు. దీంతో ఆదివారం బెల్గవి నుండి సికింద్రబాద్ వరకు నడిచే ఎక్స్‌ప్రెస్ రైలును మణుగూరు వరకు పొడగిస్తూ సౌత్‌జోన్ సెంట్రల్ రైల్వే ఉత్తర్వులు జారీ చేసింది. మణుగూరు ప్రాంత ప్రజలుకవితకు ధన్యవాదాలు తెలిపారు.

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

**మహబూబాబాద్, మే7, ప్రభాతవార్త**

ఒ యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి మున్సిపాలిటీ పరిధిలోని ఈదూలాలపూసపల్లిలో చోటుచేసుకుంది. రూరల్ సిఐ కథనం ప్రకారం..



ఈదూలాలపూసపల్లికి చెందిన మహ్మద్ ఫకృద్దిన్(20) డిగ్రీ చదువుతూ మధ్యానికి బానిసయ్యాడు. ప్రతిరోజు తాగివచ్చి చెల్లెను, తల్లిని కొడుతూ ఉండేవాడు. రాత్రి తాగివచ్చి ఇంట్లో గొడవ చేసి ఫొన్ మాట్లాడుకుంటూ బయటకు వెళ్లాడు. అదే రాత్రి 12.30 గంటలకు డోర్ చప్పుడు కావడంతో తల్లి బయటకు వచ్చి చూడగానే ఉమర్ రక్తం మడుగులో మృతి చెంది పడి ఉన్నాడని తెలిపారు. తల్లి పిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో రెవెన్యూ జట్టు విజయం



**మహబూబాబాద్, మే7, ప్రభాతవార్త**

జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో పోలీస్, రెవెన్యూ జట్లు ఆదివారం ఫెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో తలబడ్డాయి. తొలుత టాస్ గెలిచిన రెవెన్యూ జట్టు బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్ ఎంచుకున్న ఎస్పి శరత్‌చంద్రపవార్ ప్రాతినిధ్యం వహించిన పోలీస్ జట్టు నిర్ణిత 16ఓవర్లలో 10వికేట్ల నష్టానికి 98పరుగులు చేశారు. అనంతరం 98పరుగల లక్ష్యంతో బరిలోకి దిగిన కలెక్టర్ శశాంక ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ జట్టు 10ఓవర్లకు ఒక వికెట్‌కూడా కోల్పోకుండా విజయాన్నిసాదించింది. రెవెన్యూ జట్టులో వెంకటేష్ 39బాల్స్‌లో 69పరుగులు చేసి రెవెన్యూ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. చివర్లో బ్యాటింగ్ వచ్చిన కలెక్టర్ శశాంక విజయానికి రెండు పరుగులు అవసరం కాగా నాలుగు కొట్టి జట్టును గెలిపించాడు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్‌చేయాలి



**మహబూబాబాద్, నెహ్రూసెంటర్, మే7, ప్రభాతవార్త**

గత పది రోజుల నుండి నిరవదదిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం దీక్షా శిభిరాన్ని సందర్శించి వారికి సంఘీబావం తెలిపారు. జూనియర్ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్‌ల కోసం రిలేదీక్షలు చేస్తున్నా వారిని రెగ్యులర్ చేయాలన్నారు. వారు విదులు నిర్వహించిన నాలుగు సంవత్సరాల కాలాన్ని ప్రొబెషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించి పరిగణలోకి తీసుకోవాలన్నారు. మరణించిన వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగ నియామకం చెపట్టాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

# బహుజన రాజ్యాధికారం బిఎస్పితోనే సాధ్యం

తొర్రూరు రూరల్, మే 7, ప్రభాతవార్త



బహుజన రాజ్యాధికారం బిఎస్పితోనే సాధ్యం అని బిఎస్పి మండల కన్వీనర్ ఈదునూరి ప్రసాద్ అన్నారు. ఆదివారం హైద్రా బాద్‌లో జరిగే బిఎస్పి తెలంగాణ భరోసా సభకు మండల నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు దొరల గడిల పాలన నుండి విముక్తి కల్పించేందుకు ఆర్థిక, సామా జిక, రాజకీయంలో సమానత్వంలో భరోసా ఇవ్వడానికి పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి వస్తున్నారన్నారు. బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ నాయకులకు బిఎస్పితోనే న్యాయం జరుగుతుందన్నారు. బిఎస్పి అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో తెలంగాణలో బిఎస్పి ఏర్పడడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వరి, సంపత్, ఐలయ్య, వెంకటాద్రి, దామోదర్, శ్రీకాంత్, రహిమ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లారీల కొరతతో రైతుల ఇబ్బందులు

నెల్లికుదురు, మే 7, ప్రభాతవార్త



వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యంను కాంటాలు పెటినప్పటికి లారీలు రాకపోవడంతో రైతుల వరిధాన్యంను తరలింపు అయ్యే పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులు పడ్తున్నారని రైతు సంఘం జల్లా నాయకులు పెరమాండ్ల బాబుగౌడ్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని పలు కొనుగోలు కేంద్రాలను సందర్శించి కాంటాలు పెట్టి తరలించకుండా ఉన్న, ధాన్యం భస్తాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ప్రస్తుతం ఎప్పుడు కురుస్తుందో తెలియని ఆకాల వర్షాలకు రైతుల ధాన్యం కాంటాలు ఐనప్పటికి లారీల కొరతతో మిల్లులకు తరలించకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటవెంటనే మిల్లులకు తరలించే ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ప్రియాంక గాంధీ హాజరయ్యే యువ సంఘర్షణ సభను జయప్రదం చేయండి

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మే 8న ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యే యువ సంఘర్షణ సభను జయప్రదం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పిలుపునిచ్చారు. హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో సోమవారం జరుగబోయే యువ సంఘర్షణ సభకు ప్రియాంక గాంధీ సంబంధించి ఏర్పాట్లపై, విధి విధానాలపై ఉప్పల్‌లోని ఎ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఆదివారం జరిగింది. యువ సంఘర్షన సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, ఉప్పల్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మైనారిటీ సెల్ నాయకులు, బిసి సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగిపై దాడి హేయమైన చర్య

తొర్రూరు రూరల్, మే 7, ప్రభాతవార్త

సూర్యాపేట మున్సిపల్ ఉద్యోగి బిక్షంనాయక్‌పై అక్రమ నిర్మాణదారుడు దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. విదులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై దాడిచేయడాన్ని హత్యాయత్నం కింద కేసునమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఒక ఉద్యోగి పై అధికారి చెప్పిన పనులు చేస్తున్న సమయంలో ఇలాంటి ఒడిదొడుకులు జరిగితే మున్సిపల్ కమీషనర్‌లు తీవ్రంగా పరిగణిస్తేనే కిందిస్థాయి సిబ్బందికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు నర్సయ్య, శంకర్,వెంకన్న, శ్రీకాంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు రాజన్న హుండీ లెక్కింపు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ అధికారులతో పాటు సేవా సమితి సభ్యులు పాల్గొంటారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రైతులకు టార్పాలిన్స్ పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అకాల వర్షాల వల్ల రైతులు పండించిన పంటలు తడిసిపోయి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు, కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట, రాంపల్లి గ్రామాల్లోని చిన్న, సన్నకారు రైతులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ సాదాలు వెంకటేశ్వర్లు, ఇసి మెంబర్స్ గంట్ల రాంచంద్రారెడ్డి, డివిఎస్ మూర్తి, అజీజ్, ఆయా గ్రామాల రైతులున్నారు.

## తెలంగాణ భరోసా సభకు తరలిన బిఎస్‌పి నాయకులు

తంగళపల్లి, ప్రభాతవార్త :



హైదరాబాదులో జరిగే తెలంగాణ భరోసా సభకు తంగళపల్లి మండల బీఎస్పీ నాయకులు తరలి వెళ్లారు. తెలంగాణ భరోసా సభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షులు మాయావతి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు ప్రేమ్, మండల బిఎస్పీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నెల్లికుదురు, మే 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1997..98 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న సమావేశం స్టేజిని రూ.60వేలతో పునర్నిర్మాణం చేయించి పాఠశాల ఎచ్ఎం, ఎంఈఓ గుగులోతు రాము, అప్పటి ఎచ్ఎం వీరభద్రచారీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి నాటి బాల్య స్నేహితులు సింగారపు యాకేష్, కుమ్మరికుంట్ల మౌనేందర్,పులి రమేష్, నరేందర్, కడారి వెంకటరమణ, ఆకుల రవి,రజిత, కవిత, కల్పన, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి గెలుపుతోనే అన్ని వర్గాల అభివృద్ధి

నెల్లికుదురు, మే 7, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి నేతృత్వంలోని బిఎస్‌పి పార్టీ గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సాధ్యమౌతుందని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళరించి, బిఎస్పి తెలంగాణ భరోసా సభకు నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హైద్రాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో బిఎస్‌పి పార్టీ సమావేశానికి సహోదరి మాయావతి వస్తున్నారన్నారు.కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా లీకేజీ ప్రభుత్వంగా మారిందన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకోసం మాయావతి 36 మంది ఎంపిలతో పూర్తి మద్దతు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులు బ్యాంకుఅకౌంట్లను కార్పోరేట్ అకౌంట్‌గా మార్చుకొండి

రామగిరి - ప్రభాతవార్త

సింగరేణిలో పనిచేసే కార్మికులు, అధికారులు తమ బ్యాంకు అకౌంట్లను కార్పోరేట్ శాలరి అకౌంట్‌గా మార్చుకోవాలని డైరక్టర్ ఫైనాన్సు పా ఎస్ బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీం కోసం ఏలాంటి రుసుము లేదని సింగరేణి సంస్థ తమ వద్ద పనిచేసే కార్మికులకు,అధికారులకు నెలవారి జీతాలను ఎస్‌బిఐ, యూనియన్‌బ్యాంకు తదితర బ్యాంకుల ద్వార చెల్లిస్తుందని ఆయన తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా మొత్తం 44వేల మంది ఉద్యోగులకు వారి సేవింగ్ బ్యాంకు అకౌంట్ల ద్వార చెల్లింపులు జరుగుతున్నాయని అవి నెలకు రూ.300కోట్ల వరకు ఉంటాయన్నారు. సింగరేణి కార్మికులకు, ఉద్యోగులకు ప్రమాదభీమా స్కీం అమలు చేయటానికి సేవింగ్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు కార్పోరేట్ శాలరి అకౌంట్‌గా మార్చుకోవాలన్నారు. ఇప్పటివరకు 30వేల మంది కార్మికులు వారి బ్యాంకు అకౌంట్లను మార్చుకున్నారని మిగిలినవారు కూడ మార్చుకోవాలన్నారు.

# గూడూరు గుడిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు





**గూడూరు, మే 7, ప్రభాతవార్త**

గూడూరులోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో వారం రోజులుగా కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆదివారం ముగింపు పలికారు. చివరిరోజు ఉదయం నుండి నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈనెల 1 నుండి స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా తొలి మూడు రోజులు అధ్యయనోత్సవాలు, ఆ తర్వాత నాలుగు రోజులు బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈనెల 5న కళ్యాణోత్సవం, ఆ తెల్లవారి బండ్లు తిరుగుడు వేడుక భక్తులకు కనువిందు చేయగా ఆదివారం నాటి కార్యక్రమాల్లో కూడా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం ఉదయం నిర్వహించిన దోపు సేవలో గరుడ, హనుమద్వాహనాలపై స్వామి వారిని పట్టణంలో ఊరేగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వసంతోత్సవం కనువిందు చేసింది. దేవతా విగ్రహాలతో ఆలయ అర్చకులు నృత్యాలు చేస్తుండగా భక్తులు కుంకుమ చల్లి ఆ వేడుకలో పాలు పంచుకున్నారు. ఈ వేడుక తర్వాత స్థానిక పాకాల వాగులో స్వామి వారి చక్రస్నాన ఘట్టం ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ రీతిలో వేద మంత్రాల మధ్య కొనసాగిన ఈ వేడుకలో పాల్గొన్న భక్తులు గోవిందనామ స్మరణతో పులకించిపోయారు. బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకగా అదే రాత్రి ఆలయ ప్రాంగణంలో శేషవాహన సేవతో పాటు, శ్రీపుష్పయాగం, ద్వదశారాధనలు, ధ్వజపట ఉధ్వాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు, ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చక బృందం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించగా ముగింపు వేడుకల్లో ఆలయ కమిటి అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, శివాలయ కమిటి చైర్మన్ ఏపూరు రవీందర్‌రెడ్డిలతో పాటు లక్ష్మీనారాయణస్వామి సేవా సమితి ప్రతినిధులు మేర్గు నరేష్, పుల్లూరు భాస్కర్, చిక్కుల నరేష్, మేర్గు భరత్, కందికొండ శ్రీను, పిట్టల మధు, సమ్మెట చాణక్య, బొల్లికొండ రాజు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బ్రహ్మోత్సవాలు ఆసాంతం హనుమాన్ భక్త మండలి గురుస్వాములు శ్రీపాల్‌రెడ్డి, మల్లయ్యగౌడ్‌ల ఆధ్వర్యంలో పలువురు హనుమాన్‌ధీక్షా స్వాములు ప్రతి నిత్యం స్వామి వారి సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రత్యేకతను చాటుకున్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి




**కేసముద్రం, మే 7, ప్రభాతవార్త**

అకాల వర్షాల కారణంగా పంటలను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఐ జిల్లా కారదర్శి బి.విజయసారథి డిమాండ్ చేసారు. మండలంలో ఇటీవల కురిసన వర్షాలకు తడిచిన మక్కజొన్న పంటను ఆదివారం ఆయన పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలకు పంట నష్టపోయిన మక్కజొన్న, మామిడి, పుచ్చతోటలకు, కూరగాయల రైతులకు ఎకరాన రూ.20వేల చొప్పున, వరి రైతులకు రూ.30వేల చొప్పున నష్టపరిహారం నిర్ధారించి వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలి

**కేసముద్రం, మే 7, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కొందరికే అమలు చేస్తున్న దళితబంధు పథకాన్ని అర్హులైన ప్రతి దళితుడికి అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేయాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. దళితబంధు మొదటి విడతలో ఎలాంటి మార్గదర్శకాలు లేకుండానే కేవలం కొంతమందికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేసారన్నారు. అదేవిధంగా మొదటి విడత పంపిణిలో జరిగిన అవకతవకలను ధృష్టిలో ఉంచుకొని ఈసారి లబ్దిదారుల ఎంపికకు జిల్లా స్థాయిలో కలెక్టర్లను నోడల్ అధికారులుగా నియమించాలని డిమాండ్ చేసారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ ప్రమేయం లేకుండా ప్రభుత్వ అధికారులకే పూర్తి అధికారాలు ఇచ్చి గ్రామ సభల తీర్మానాల ద్వారా అర్హులైన దళిత కుటుంబాలకు ఈ పథకం అమలు చేయాలని కోరారు.

## అనుమానాస్పద స్థితిలో గొర్రెలు మృతి

**గూడూరు, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని గాజులగట్టు గ్రామంలో పలువురికి చెందిన 15 గొర్రెలు, మేకలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాయి. గ్రామంలోని పలువురికి చెందిన గొర్రెల మంద గ్రామ సమీపంలో అటవీప్రాంతంలో ఉన్న చెలుకలవైపు మేతకై వెళ్లగా మేత మేస్తూనే వాటిలో కొన్ని మృత్యువాత పడ్డట్లు గ్రామస్తులు తెలిపారు. గాజులగట్టు-రాజనపల్లి గ్రామాల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇటీవలే గ్రామ కురుమ కుటుంబాల ఆధ్వర్యంలో బీరన్న ఉత్సవాలు నిర్వహించగా ఆ వెంటనే ఈ సంఘటన చోటు చేసుకోవడం ఆయా కుటుంబాలను ఆశ్చర్యానికి గురి చేసింది. గతంలో కూడా ఆ ప్రాంతానికి మేతకై వెళ్లిన ఒకటి రెండు గొర్రెలు ఇలాగే మృతి చెందాయని, ఆ ప్రాంతంలో తిరిగే కొన్ని నెమళ్లు కూడా మృతి చెందాయని గ్రామస్తులు కొందరు తెలిపారు. గొర్రెల మృతికి అసలు కారణం ఏమటిటన్నది తెలుసుకునేందుకు ఆ గొర్రెలకు చెందిన యజమానులు వాటి శరీర భాగాలు కొన్ని తీసి సోమవారం ల్యాబ్‌కు పంపించేందుకు నిల్వ చేసి ఉంచినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఆదివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మండలంలో తన పర్యటన సందర్భంగా గాజులగట్టు గ్రామాన్ని కూడా సందర్శించి గొర్రెల మృతి సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన వారికి ఒక గొర్రెల యూనిట్ మంజూరు చేయించేందుకు హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

**గూడూరు, మే 7, ప్రభాతవార్త**

అనారోగ్యంతో మృతి చెందిన తండ్రికి కూతురే తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన మండలంలోని నాయకపల్లి గ్రామంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. నాయకపల్లి గ్రామానికి చెందిన యార సాంబయ్య (45) అనే వ్యక్తి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాగా అతనికి సంతానంగా ఇద్దరు కూతుళ్లే కావడంతో అంత్యక్రియల్లో భాగంగా తలకొరివి పెట్టేందుకు పెద్ద కూతురు మునీశ్వరి ముందుకొచ్చింది. అదే రోజు సాయంత్రం నిర్వహించిన అంత్యక్రియల్లో ఆమె తండ్రికి తల కొరివి పెట్టి అంతిమ సంస్కారం పూర్తి చేసింది.

## విశ్రాంత పోలీసు ఉద్యోగికి ఎమ్మెల్యే నివాళి

**గూడూరు, మే 7, ప్రభాతవార్త**



మండలంలోని కోబల్‌తండాకు చెందిన విశ్రాంత పోలీసు ఉద్యోగి మూడు భధ్రు ఆదివారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శించారు. తండాకు చెందిన సర్పంచ్ మూడు కమల భర్త శ్రీను తండ్రయిన భధ్రు మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్థానిక బిఆర్ఎస్‌నాయకులతో కలిసి తండాకు వెళ్లారు. అక్కడ భధ్రు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం గూడూరు, అయోధ్యాపురం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, వైస్ఎంపిపి ఆరె వీరన్న, శోభన్‌రెడ్డి, శోభన్‌బాబు తదితరులు ఉన్నారు.

## కేసముద్రం టు వేములవాడ బస్ సర్వీస్

**కేసముద్రం, మే 7, ప్రభాతవార్త**



తమ సంస్థ అభ్యర్థన మేరకు ఆర్టీసి అధికారులు కేసముద్రం మీదుగా వేములవాడ పుణ్యక్షేత్రానికి బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ వాచ్‌డాగ్ వ్యవస్థాపక అద్యక్షుడు చిట్యాల వీరన్న తెలిపారు. ఈ కొత్త బస్సు సర్వీస్‌ను ఈనెల 8 నుండి ప్రారంభిస్తున్నట్లు మహబూబాబాద్ డిపో మేనేజర్ జలగం విజయ్ వెల్లడించినట్లు వీరన్న తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటలకు మహబూబాబాద్ నుండి బయలు దేరి కేసముద్రంకు 9.20కి చేరుకుంటుందని, అక్కడి నుండి గుండెంగ, నెక్కొండ, వరంగల్ మీదుగా వేములవాడకు మధ్యాహ్నం 2.15 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. అదే విధంగా తిరుగు ప్రయాణంలో కేసముద్రంకు రాత్రి 7.40కు చేరుకుంటుందని తెలిపారు. వేములవాడకు వెళ్లే రాజన్న భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా బస్సు సర్వీస్ మంజూరు చేసిన డిపోమేనేజర్‌కు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, మే 7, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాదిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆదివారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన బొట్ల కొత్త సుగుణ- కొమురయ్య దంపతుల కుమారుడు రాకేష్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బాదిత కుటుంబాన్ని పరామర్శించి తనవంతు సహాయంగా 50 కేజిల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్, తూటి రమేష్, ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భధ్రయ్య, ఆకుల అశోక్, తేజావత్ శివ, ఒంటరి రాజు, బాదావత్ బాలు, బాదావత్ సంతోష్, పడిదెం కట్టస్వామి, ఒంటరి అశోక్, పెద్దమ్మల సతీష్, ఈర్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో కమ్యూనిష్టులను గెలిపించాలి

### శ్రమకు తగ్గ ఫలితం రానప్పుడే పోరాటాలే శరణ్యం

### ప్రభుత్వాలను ప్రశ్నించేది కమ్యూనిష్టులే

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 07:**
చట్ట సభలోక్లి కమ్యూనిష్టులను పంపినప్పుడే ప్రభుత్వాను ప్రశ్నించి ప్రజా సమస్యలపై పోరాడుతారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలు చట్టసభల్లో లేనప్పుడే దేశ భవిశ్యత్తు రాష్ట్ర భవిశ్యత్తు అంధాకారం అవుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయదానికి కమ్యూనిష్టులు ముందంజలో ఉంటారని కేసులకు జైళ్లకు పోరాటాలకు వెనకాడరని అన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాల్లో బ్యాంకింగ్, ఎల్ఐసి రవాణా జాతీయకరణ చేయడంలో కమ్యూనిష్టులు ఉధ్యమాలు చేశారని అన్నారు. ప్రస్థులం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ప్రజలను శక్తిహీనులను చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఆధార్ శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మర్రి శ్రీనివాస్, వెంకటరమణ, రాజ్‌కుమార్, మంచాల రమాదేవి, సంతోష్, తిరుపతి, కంచర్ల సదానందం, నిమ్మల మనోహార్, తండయ్య, రాజనర్సు, భాస్కర్ రెడ్డి, తిరుమల, స్వప్న, లలిత తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఈనెల 8న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల నష్టం, ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాల నిర్వహణ నిమిత్తం జిల్లా అధికారులను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి పంటలు, ఆస్తి, పశువుల ప్రాణనష్టం అంచనా వేయడానికి సర్వే నిర్వహించడంకోసం అధికారులను నియమించబడిన నేపథ్యంలో ఈనెల 8న(సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ గమనించి సోమవారం కలెక్టర్ కార్యాలయంకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

# ప్రతీ ఒక్కరికి గోల్డెన్ అవర్‌పై అవగాహన అవసరం

**ఎడ్యుకేషన్ కేయూ, మే7 ప్రభాతవార్త :**
సమాజంలోని ప్రతీ ఒక్కరికి గోల్డెన్ అవర్‌పై అవగాహన అవసరం అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వద్దిరాజులు రాకేష్ అన్నారు. వాసవి కేసీజీఎఫ్ డాక్టర్స్ వరంగల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, వరంగల్ అనస్తేషియా బ్రాంచ్ సంయుక్తంగా వాసవి కేసీజీఎఫ్ డాక్టర్స్ వరంగల్ అధ్యక్షులు డా.సోమశ్రీధర్ అధ్యక్షతన వరంగల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన గుండె పునరుజ్జీవనం(సీపీఆర్)పై అవగాహన కల్పించారు. ఈ అవగాహనలో ఈమధ్యకాలంలో గుండెపోటు మరణాలు పెరిగిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరిపై సీపీఆర్‌పై అవగాహన అవసరం అని, ఒక అత్యవసర శిక్షణ కేవలం వైద్యసిబ్బందితోపాటు ప్రతీ ఒక్కరికి దీనిపై అవగాహన ఉంటే మరణాలు రేటు తగ్గుతుందన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన వాసవి క్లబ్ వరంగల్ జిల్లా గవర్నర్ రవ్వా గీత మాట్లాడుతూ ఆపద సమయంలో కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు, తోటి ప్రయాణీకులు సీపీఆర్ గురించి తెలుసుకుంటు ప్రాణాలను కాపాడగలిగిన వారం అవుతామన్నారు. కోవిడ్ అనంతరం




గుండెసంబంధిత మరణాలు పెరిగాయన్నారు. ఈ శిక్షణకు హాజరైన వారిని అభినందించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ వల్లాల పృథ్వీరాజ్, కేయూ ఆరోగ్యకేంద్ర సిబ్బంది డా.ఎస్.అనిల్‌కుమార్, సిబ్బంది సలీమ్‌పాషా, సంగాల శ్రీను, పల్లవి పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని పారద్రోలి దేశాన్ని కాపాడుకుందాం

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి



**మరిపెడ, మే7, ప్రభాతవార్త**
భారతదేశ రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగిస్తున్న ప్రధాని నరేంద్రమోడి పరిపాలనను అంతమొందించి దేశాన్ని కాపాడేసమయం ఆసన్నమైందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు బిజెపి హటావో.. దెశ్‌కో బచావో.. కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం నిత్యవసర సరకుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యుడికి అందని ద్రాక్షలా మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను అంబాని, అదానిలకు దోచిపెడుతున్నాడని, సమైక్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగానికి పాల్పడుతూ మోడీ గీతలు చెల్లిపోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.శ్రీనివాస్‌గౌడ్, ఎం.బాలకృష్ణ, పి.వెంకన్న, సిహెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు నియోజకవర్గంలో టిడిపికి పునర్ వైభవం తీసుకువస్తాం

### సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళతాం

### కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలి

### ములుగు లీలా గార్డెన్‌లో నేడే మినీ మహానాడు

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాక

### తెలుగు దేశం పార్టీ ములుగు జిల్లా ఇంచార్జీ ఏర్ల వెంకన్న



**ములుగు, మే 7, ప్రభాతవార్త :**
ములుగు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి పునర్ వైభవం తీసుకువస్తామని ములుగు జిల్లా ఇంచార్జీ ఏర్ల వెంకన్న అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జాఞనేశ్వర్ నాయకత్వంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 9 ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే మినీ మహానాడుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్ల వెంకన్న టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు, ప్రస్తుత పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలను ములుగు జిల్లాలోని ప్రజల్లోకి తీసుకెళతామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఆయన రాష్ట్రంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమంతో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారని వివరించారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి క్యాడర్‌ను ఆయన ఏకం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారం చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. మినీ మహానాడు కార్యక్రమం విజయవంతానికి ఆయా నియోజకవర్గ ఇంచార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు సలీం, అఖిల్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ లావుడియా రమేష్, గందె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్దపీఠ : ఎంపి కవిత



**నెల్లికుదురు, మే 7, ప్రభాతవార్త**
తెలంగాణలో దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్దపీఠ వేస్తున్నారని మహబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామ శివారు కోరగుట్టపై స్వయంభూవుగా వెలిసిన శ్రీలక్ష్మినర్సింహాస్వామి కళ్యాణంను దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపి కవిత కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని వేదపండితులు అందించే భగంతుని అశీర్వాదాలు, తీర్ధప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్తూరి ఉప్పలయ్య, ఎంపిటీసి వేశాల క్రిష్టయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ తండ నర్సయ్య, దేవస్థాన చైర్మెన్ మద్దినేని శ్రీను, వైస్ చైర్మెన్ నరేష్, అనీల్, గొడుగు రామకృష్ణ, గుట్టయ్య పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్ జాతీయస్థాయికి ఎంపికైన కుమార్, అఖిల

**స్టేషన్‌ఘన్‌పూర్, మే7 ప్రభాతవార్త :**
ఈనెల 5న నారాయణపేట జిల్లా మక్తల్‌లో జరిగినటువంటి షూటింగ్ బాల్‌రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను కనబర్చి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామానికిచెందిన అన్నెపుకుమార్, చంద్రుతండాకు చెందిన అఖిల జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగింది. వీరు ఈనెల 25నుంచి 28వరకు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరగ బోయే జాతీయస్థాయిలో పాల్గొంటారు. వీరి ఎంపికపట్ల ఆదివారం షూటింగ్ బాల్ అసోసియేషన్ జనగామ జిల్లా చైర్మన్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు పురామని రజాక్ యాదవ్, బొజ్జపల్లి సుభాష్, భూక్య సుధాకర్‌నాయక్‌లు వీరిని అభినందించారు.



